తెలుగు దినపత్రిక
https://aksharagalam.com
# అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం
పేజీలు: 8 | వెల: 3 | సంపుటి:3 | సంచిక: 235
శనివారం 31, జనవరి 2026
॥ ఎడిటర్: దయాకర్ రెడ్డి ॥

## ఏప్రిల్ 19న మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష




హైదరాబాద్,జనవరి30(అక్షరగళం):
తెలంగాణ మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకొరకు ఇప్పటికే అడ్మిషన్ టెస్ట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఆరవ తరగతి నుంచి 10వ తరగతి వరకు అడ్మిషన్లకు పరీక్ష నిర్వహించనున్నారు. జనవరి28 నుంచి ఆన్ లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ మొదలైంది. ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఏప్రిల్ 19న మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. మోడల్ స్కూళ్లలో ప్రవేశ పరీక్ష రాయాలనుకునే విద్యార్థులు ఓబీసీలు రూ.200లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగ విద్యార్థులు రూ.125లు పరీక్ష ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 19న ప్రవేశ పరీక్ష రెండు దఫాలుగా నిర్వహిస్తారు. ఉదయం 10గంటల ఉంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆరవ తరగతి విద్యార్థులకు, 7తరగతినుంచి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2గంటలనుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రవేశపరీక్ష నిర్వహించనున్నారు.



### చంద్రబాబుతో దోస్తీతో ఎపికి లైన్ క్లీయర్

- తెలంగాణ ప్రాజెక్టులకు పాతర
- నల్లమల సాగర్ ప్రాజెక్ట్ కోసం నాటకాలాడుతున్న రేవంత్
- ఇరిగేషన్ మీటింగ్ బాయ్‌కాట్ చేయడం ఒక్కటే మేలు
- రేవంత్‌ను ప్రజాక్షేత్రంలో ఎండగడతామన్న హరీష్ రావు

2లో



### ఆర్థికమంత్రిగా నిర్మలమ్మ రికార్డు

- వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ సమర్పణ
- అత్యధికసార్లు ప్రవేశ పెట్టిన మహిళా మంత్రిగా ఘనత

2లో

## కేసీఆర్‌కు సిట్ షాక్



- మరోమారు నోటీసులు జారీ
- ఫామ్‌హౌజ్‌లో విచారణ కుదరదని స్పష్టీకరణ
- నందినగర్ ఇంట్లోనే విచారిస్తామని వెల్లడి
- ఆదివారం 3గంటలకు విచారణకు సిద్ధంగా ఉండాలని నోటీస్
- న్యాయనిపుణులతో చర్చించి నోటీసులు ఇచ్చిన సిట్

హైదరాబాద్,జనవరి30(అక్షరగళం):
ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. సిట్ అధికారులు శుక్రవారం మరోసారి ఆయనకు నోటీసులు ఇచ్చారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే కేసీఆర్‌ను విచారించాలని నిర్ణయించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు అందుబాటులో ఉండాలని తెలిపారు. కాగా, నిన్న( గురువారం) సిట్ అధికారులు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే.

నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి సిట్ అధికారులు వెళ్లి నోటీసులు అందజేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు విచారణకు అందుబాటులో ఉండాలని నోటీసులో స్పష్టం చేశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న కేసీఆర్ అభ్యర్థనను సిట్ తిరస్కరించింది. హైదరాబాద్ నందినగర్లోని నివాసంలో అందుబాటులో ఉండాలని కేసీఆర్‌కు సూచించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరుకావాలని జనవరి 29న 160 సీఆర్ పీసీ కింద సిట్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ ఫామ్ హౌస్‌లో ఉండగా.. బంజారా హిల్స్‌లోని నందినగర్‌లో ఆయన నివాసంలో అధికారులు నోటీసులు అందించారు. జనవరి 30న మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరుకావాలని తెలిపారు. మిగతా.. 2లో

## వెదురు కర్రలే దైవాలుగా... గద్దెలే గర్భగుడులుగా

- కోట్లాది హృదయాలను ఏకం చేస్తున్న జాతర
- మేడారం మహా జాతరకు ప్రముఖుల రాక
- గవర్నర్, డిజిపి, మంత్రుల దర్శనాలు



మేడారం,జనవరి 30(అక్షరగళం):
వెదురు కర్రలే దైవాలుగా, గద్దెలే గర్భగుడులుగా, పసుపు,కుంకుమలే వజ్రాభరణాలుగా, బెల్లమే నిలువెత్తు బంగారంగా, ఒడిబియ్యమే పరమాన్నంగా, చీర ముక్కరైక బట్టలే సారెలుగా మారి తల్లులకు సమర్పించే అపూర్వ ఆధ్యాత్మిక మహోత్సవం మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర భక్తి పారవశ్యంతో అట్టహాసంగా కొనసాగుతోంది. వన దేవత మన దేవత జన దేవత అంటూ అపార విశ్వాసంతో కోట్లాది భక్తుల హృదయాలను ఏకం చేసే ఈ ప్రపంచ ప్రసిద్ధి గాంచిన జాతరకు దేశం నలుమూలలతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తజనం మేడారానికి తరలివస్తున్నారు. జాతర ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడుతోంది. ఎటు చూసినా భక్తులే దర్శనమిస్తున్నారు. క్రమబద్ధంగా ఏర్పాటు చేసిన క్యూ లైన్లలో భక్తుల బారులు దర్శనానికి ఎదురు చూస్తుండగా, ప్రశాంత వాతావరణంలో తల్లుల దర్శనాలు సజావుగా కొనసాగుతున్నాయి. భారీరద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాయి. ట్రాఫిక్ నియంత్రణ, క్యూ లైన్ నిర్వహణ, భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు.జంపన్న వాగులో పుణ్యస్నానాలతో భక్తుల సందడి నెలకొనగా, గద్దెల వద్ద భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. జాతర ప్రాంగణం అంతటా వైద్య బృందాలు అప్రమత్తంగా సేవలందిస్తుండగా, క్యూ లైన్ల వద్ద వాలంటీర్లు నిరంతరం భక్తులకు సహకారం అందిస్తున్నారు. భక్తుల రద్దీని తట్టుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు సమర్థంగా కొనసాగుతున్నాయి.మేడారం మహా జాతరకు వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి సుమారు 500 మంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు సేవలందిస్తున్నారు. సమ్మక్క?సారలమ్మ గద్దెల వద్ద, క్యూ లైన్లలో భక్తులకు సహాయం చేయడం, జంపన్న వాగు వద్ద సూచనలు ఇవ్వడం,



తప్పిపోయిన భక్తులను శిబిరాలకు చేర్చడం వంటి సేవలతో వాలంటీర్లు జాతరలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు శ్రీ సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నిలువెత్తు బంగారం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తల్లులను దర్శించుకున్నారు. మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ అమ్మవార్లను దర్శించుకున్నారు .మంత్రి శ్రీమతి సీతక్క, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పాయం వెంకటేశ్వర్లు, గండ్ర సత్యనారాయణ అమ్మవార్లను దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ గ్యారత్ వెన్ ఓవెన్ మిగతా.. 2లో

## జనసంద్రమైన మేడారం

- భారీగా తరలివచ్చిన భక్తులు
- క్యూలైన్లలో గంటలతరబడి నిరీక్షణ

ములుగు,జనవరి 30(అక్షరగళం):
మేడారం మహా జాతరలో సమ్మక్క, సారల మ్మలు గద్దెలనెక్కారు. ఈ నేపథ్యంలో ఆ వన దేవతలను దర్శించుకునేందుకు భక్తులు శుక్రవారం పోటెత్తారు. దీంతో భక్తులను కంట్రోలు చేయడం ఒకానొక దశలో తీవ్రంగా పరిణమించింది. ఇప్పటికే పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఈ జాతరకు మిగతా.. 2లో

## దానం అనర్హతపై స్పీకర్ విచారణ



- కౌశిక్ రెడ్డి పిటిషన్ ఆధారంగా క్రాస్ ఎగ్జామిన్
- సమయం కోరిన బిజెపి నేత మహేశ్వరెడ్డి
- 18న విచారణకు హాజరు కావాలని గడువు

హైదరాబాద్,జనవరి30 (అక్షరగళం):
పార్టీ ఫిరాయింపు కేసులో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ విచారణ పూర్తయ్యింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి వేసిన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మిగతా.. 2లో



## తెలంగాణ నీటి ప్రయోజనాలను వదులుకోం..

- పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుపై చర్చే లేదు
- హరీష్ రావు నిజాలు తెలుసుకుని మాట్లాడాలి
- పదేళ్లలో సాగునీటి రంగాన్ని భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్
- మండిపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,జనవరి 30(అక్షరగళం):
కేంద్ర జలసంఘం ఛైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టు అంశాన్ని అధికారులు పూర్తిగా వ్యతిరేకించినట్టు తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. నదీ జలాల్లో తెలంగాణ ప్రయోజనాలు పరిరక్షించేలా అవసరమైన వాదనలను అధికారులు వినిపించారని చెప్పారు. పోలవరం - బనకచర్ల లేదా నల్లమలసాగర్‌కు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని శుక్రవారం నాటి సమావేశంలో సీడబ్ల్యూసీ ఛైర్మన్ స్పష్టంగా చెప్పారన్న మంత్రి... గతంలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కూడా లిఖితపూర్వకంగా తెలిపారని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో తెలంగాణకు నీటి వాటాల్లో నష్టం జరిగిందని ఆరోపించారు. కృష్ణా, గోదావరి మిగతా.. 2లో

## హార్వర్డ్‌వర్సిటీలో సీఎం రేవంత్ శిక్షణ

- వారం రోజుల సర్టిఫికెట్ కోర్సు పూర్తి

హైదరాబాద్,జనవరి 30(అక్షరగళం):
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలో ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీలోని కెన్నెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లోఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. లీడర్ షిప్ అనే కోర్సును పూర్తిచేసి సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని పొందారు. జనవరి 25న ఈ కోర్సు ప్రారంభమవగా జనవరి 30 వరకు అంటే వారం రోజుల పాటు నిర్వహించారు. ఈ కోర్సులో సీఎం రేవంత్‌తో పాటు 62 మంది కోహోర్ట్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. దాదాపు 20కి పైగా దేశాల నుంచి ప్రతినిధులు ఇందులో భాగస్వాములయ్యారు. అమెరికాలోని



కేంబ్రిడ్జ్‌లో మైనస్ 24 డిగ్రీల తీవ్ర చలిలోనూ రేవంత్ రెడ్డి ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తరగతులకు హాజరయ్యారు. కేస్ స్టడీలు, గ్రూప్ డిస్కషన్లు, కన్సల్టేటివ్ వర్క్‌లతో కూడిన ఇంటెన్సివ్ ప్రోగ్రామ్‌లో భాగంగా అధికారం, మిగతా.. 2లో

## తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాల సాధనకు కృషి

- అన్ని శాఖలు నిర్దేశిత లక్ష్యంతో ముందుకు సాగాలి
- వ్యవసాయ, మత్స్య, కార్మిక శాఖలతో సిఎస్ సమీక్ష

హైదరాబాద్,జనవరి 30(అక్షరగళం):
తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాల మేరకు అన్ని ప్రభుత్వ విభాగాలకు దిశానిర్దేశం చేసేందుకు గత మూడు రోజులుగా విభాగాల వారీగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, ఈ రోజు వ్యవసాయం, సహకార, పశు సంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్య, అటవీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక, ఆహార, పౌర సరఫరాల, కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, జి.ఎ.డి సర్వీసెస్ శాఖలపై డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, తెలంగాణ విజన్ 2047 కార్యాచరణ ప్రణాళికను దృష్టిలో పెట్టుకొని నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని అదే విధంగా భవిష్యత్



లో యూరియా, ఎరువుల పంపిణీని ఐటి ఆధారిత సేవల ద్వారా పటిష్టంగా పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హార్టికల్చర్ శాఖలలో అమలవుతున్న పథకాలపై సమీక్షించారు. ఆయిల్ పామ్ ఎలాంటేషన్, ప్రజల అవసరాల మేరకు పండ్లు, కూరగాయల పెంపకం విస్తృతంగా ప్రోత్సహించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. ప్రభుత్వం హైబ్రిడ్ మోడ్ లో భాగంగా చేపట్టిన రంగారెడ్డి జిల్లా కోహెడ మార్కెట్ నిర్మాణ పనులపై సమీక్ష చేశారు. అదే విధంగా రాష్ట్రంలో రైతుల సంక్షేమం, పంటల దిగుబడి, రైతు సమస్యల పట్ల వ్యవసాయ శాఖ నిరంతర మానిటరింగ్ చేయాలని డిజిటల్ క్రాప్ సర్వే కూడా నిర్వహించాలని సూచించారు.

ూష్ట్రంలో వ్యవసాయ రంగం ప్రస్తుత మిగతా.. 2లో

## తెలంగాణలో ముగిసిన మున్సిపల్ నామినేషన్ల ఘట్టం

- భారీగా నామినేషన్లు వేసిన అభ్యర్థులు
- సాయంత్రం క్యూలో ఉన్న వారికి అనుమతి

హైదరాబాద్,జనవరి30 (అక్షరగళం):
తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. ఆఖరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నామినేషన్‌ల దాఖలుకు గడువు మగియగా.. అప్పటికే క్యూలైన్‌లలో ఉన్నవారు నామినేషన్‌లు వేసేందుకు అనుమతించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్‌ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3 వరకు గడువు విధించారు. కాగా ఫిబ్రవరి 11న రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరగనుంది. మొత్తం 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 13న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదులకు రాష్ట్ర ఎన్నికల సంఘం 'టీఈ పోల్' మొబైల్ యాప్ ఏర్పాటు చేసింది. వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులకు అవకాశం కల్పించినట్టు ఎస్ఈసీ తెలిపింది. చివరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. సాయంత్రం 5 గంటలకు నామినేషన్ గడువు మగియగా.. అప్పటి వరకు క్యూలైన్‌లో ఉన్న వారిని నామినేషన్ వేసేందుకు అనుమతించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఫిబ్రవరి 3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది.అదే రోజు ÷నైల్ అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తుంది ఈసీ. మొత్తం 2,996 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తుండగా.. 8203 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఓట్ల కౌంటింగ్ కోసం 136 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 3 వరకు విత్ డ్రాలు నిర్వహించి అదే రోజు అభ్యర్థులకు గుర్తులను కేటాయిస్తారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో 48 గంటల ముందే ప్రచారం ముగుస్తుంది. అంటే వచ్చే ఫిబ్రవరి 9వ తేదీన ప్రచారం బంద్ అవుతుంది. ఈ లెక్కన అభ్యర్థులు కేవలం ఆరు రోజులు మాత్రమే ప్రచారం చేయాల్సి ఉంటుంది.



● వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ సమర్పణ
● అత్యధికసార్లు ప్రవేశ పెట్టిన మహిళా మంత్రిగా ఘనత

# ఆర్థికమంత్రిగా నిర్మలమ్మ రికార్డు

న్యూఢిల్లీ,జనవరి 30(అక్షరగళం): నిర్మలా సీతారామన్ ఆర్థికమంత్రిగా చరిత్ర సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 1న ఆమె పార్లమెంటులో బడ్జెడెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ వరుసగా ప్రవేశపెట్టనున్న 9వ బడ్జెట్ ఇది. పార్లమెంటులో 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మాజీ మంత్రి పి.చిదంబరం సొంతం. 1996లో అప్పటి ప్రధాని హెచ్‌డీ దేవగౌడ సారథ్యంలో మంత్రి చిదంబరం తొలిసారిగా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఆ తరువాత 1997లో రెండోసారి, 2004-08 మధ్య కాలంలో వరుసగా ఐదు సార్లు, 2013, 2014ల్లో మరో రెండు సార్లు ఆయన బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇక లోక్‌సభలో అత్యంత సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలా సీతారామన్ ఇప్పటికే అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. భారత్‌కు సంబంధించిన తొలి బడ్జెట్‌ను 1860లో అప్పటి ఆర్థిక మంత్రి జేమ్స్ విల్సన్ ప్రవేశపెట్టారు. భారత మండలి సభ్యుడిగా ఆయన ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. 1857 సిపాయి తిరుగుబాటు అనంతరం, భారత ఆర్థిక వ్యవస్థలో సంస్కరణల పేరిట వలసపాలకులు ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక స్వాతంత్ర్యానంతరం, 1947 నవంబర్ 26న భారత దేశ ఆర్థిక మంత్రి ఆర్‌కే షణ్ముఖం చెట్టి తొలి బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అత్యధిక సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రికార్డును మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ సొంతం చేసుకున్నారు. మొత్తం 10 బడ్జెట్‌లను ఆయన పార్లమెంటు ముందుకు తెచ్చారు. 1959-64 మధ్యకాలంలో ఆర్థిక మంత్రిగా ఆరు సార్లు, ఆ తరువాత 1967-1969 మధ్య మరో నాలుగు సార్లు ప్రవేశపెట్టారు. ఇక ప్రణబ్ ముఖర్జీ కూడా వివిధ సందర్భాల్లో మొత్తం 8 బడ్జెట్‌లను ప్రవేశపెట్టారు. 1982-84 మధ్యకాలంలో వరుసగా మూడు సార్లు, ఆ తరువాత 2009-12 మధ్య వరుసగా ఐదు సార్లు బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వరుసగా ఐదు సార్లు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇప్పుడు తొమ్మిదోసారి నిర్మలమ్మ బడ్జెట్‌తో ముందుకు రానున్నరు. ఈ మూడేళ్లు ఆమె ఆర్థిక మంత్రిగా కొనసాగితే రికార్డు సృష్టించడం ఖాయం.




# ఎడ్ సెట్ పోస్టర్‌ను ఆవిష్కరించిన శ్రీధర్‌బాబు

హైదరాబాద్,జనవరి30(అక్షరగళం): టి-సాట్ నెట్వర్క్ ఛానళ్లు ప్రసారం చేసే ఎడ్ సెట్ ప్రసారాల షెడ్యూల్ పోస్టర్ ను రాష్ట్ర ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. సచివాలయంలోని తన ఛాంబర్ లో టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి తో కలిసి ప్రసారాల వివరాలు తెలిపే షెడ్యూల్ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడుతూ ఎడ్ సెట్ లో ఉన్నతమైన ర్యాంకులు సాధించేందుకు టి-సాట్ అందించే డిజిటల్ కంటెంట్ ను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా బీఈడీ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యకు ప్రత్యేక ప్రధాన్యత నిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. టి-సాట్ కంటెంట్ సోషల్ మీడియా ఎ-లాట్ ఫాం ద్వార అందుబాటులో ఉంటుందని, తద్వారా గ్రామీణ ప్రాంత యువతకు ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందన్నారు. తెలంగాణా ప్రభుత్వం నిర్వహించే ప్రతి పోటీ పరీక్షకు టి-సాట్ అందించే డిజిటల్ కంటెంట్ ను సద్వినియోగం చేసుకోవాలని, మే నెలలో జరిగే ఎడ్ సెట్ పరీక్ష కోసం అభ్యర్థులను సిద్ధం చేసేందుకు పిబ్రవరి రెండవ తేది నుండి మే 11వ తేది వరకూ రోజుకు నాలుగు గంటల పాటు 392 ఎపిసోడ్స్ ప్రసారం చేస్తున్నామన్నారు మంత్రి శ్రీధర్ బాబు. .బయాలజీ, పిజికల్ సైన్స్, మాథమేటిక్స్, సోషల్ స్టడీస్, ఇంగ్లీష్, తెలుగు స్జబెక్టులతో 98 రోజుల పాటు టి-సాట్ విద్య, నిపుణ ఛానళ్లతో పాటు టి-సాట్ యాప్, యూట్యుబ్‌లో ప్రసారాలు కొనసాగుతాయి. పోటీ పరీక్షలకు డిజిటల్ కంటెంట్ అందించేందుకు కృషి చేస్తున్న సీఈవో వేణుగోపాల్ రెడ్డిని మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టి-సాట్ ఎగ్జుక్యూటీవ్ డైరెక్టర్ ఎం.డి సాధిక్ పాల్గొన్నారు.

# చంద్రబాబుతో దోస్తీతో ఎపికి లైన్ క్లీయర్

● తెలంగాణ ప్రాజెక్టులకు పాతర
● నల్లమల సాగర్ ప్రాజెక్ట్ కోసం నాటకాలుడుతన్న రేవంత్
● ఇరిగేషన్ మీటింగ్ బాయ్‌కాట్ చేయడం ఒక్కటే మేలు
● రేవంత్‌ను ప్రజాక్షేత్రంలో ఎండగడతామన్న హరీష్ రావు

హైదరాబాద్,జనవరి 30(అక్షరగళం): ఏపీ సీఎం చంద్రబాబుతో సీఎం రేవంత్‌రెడ్డి దోస్తీ కట్టి తెలంగాణకు అన్యాయం చేస్తున్నడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. చంద్రబాబుతో దోస్తీ కోసం రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న రేవంత్‌రెడ్డిని తెలంగాణ సమాజం క్షమించదని అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి హరీష్‌రావు మాట్లాడారు. కేసీఆర్ హయాంలో కేంద్రానికి 10 డీపీఆర్‌లు పంపి ఏడు ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ఒక్క అనుమతి కూడా తేలేదని ఎద్దేవా చేశారు. 'ఢిల్లీ మీటింగ్‌కు వెళ్లేందుకు ఆదిత్యనాథ్ మినహా తెలంగాణ సోయి కలిగిన ఒక్క ఇంజినీర్ దొరకలేదా..?' అని హరీష్‌రావు ప్రశ్నించారు. మన తెలంగాణ నీళ్లను ఏపీకి తీసుకువెళ్లే కుట్ర ఇది. తెలంగాణ సోయి ఉన్న ఒక్క ఇంజినీర్ దొరకలేదా..? దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు చేస్తున్నారు. పోనుపోను అంటూనే మీటింగ్‌లకు అటెండ్ కావడం ఏమిటి..? తెలంగాణ నీటి హక్కులను గంపగుత్తగా ఏపీకి అప్పజెప్పడమే మీ చర్చల లక్ష్యమా..?' అని ప్రశ్నించారు. సమైక్య పాలనలో మనకు నీటి వాటాల్లో తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ.. నేడు మరో చారిత్రక ద్రోహం చేస్తున్నదని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. ఇవాళ్టి ఇరిగేషన్ మీటింగ్ ద్వారా రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు తెలంగాణకు మరణశాసనం రాయబోతున్నదని చెప్పారు. పోలవరం నల్లమలసాగర్ విషయంలో రేవంత్ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం ఏపీకి సహకరిస్తున్నది. ఆ కుట్రల తీరును ఒకసారి గమనించండి. పోను పోను అనుకుంటూనే ÷శివంత్ రెడ్డి నాడు ఢిల్లీ మీటింగ్‌కు వెళ్ళాడు. ఎజెండాలో లేదంటూనే బనకచర్లపై చర్చ జరిపాడు. పెట్టబోను అంటూనే సంతకంపెట్టి తెలంగాణ నదీ జలాల హక్కులను కాలరాశాడు. వేయను అంటూనే కమిటీవేసి ఏపీ జలదోపిడీకి రెడ్ కార్పెట్ వేశాడు. టెండర్ చివరి తేదీ అయిపోయాక సుప్రీంకోర్టుకు వెళ్ళి నల్లమలసాగర్ ప్రాజెక్టుకు పరోక్షంగా అంగీకారం తెలిపాడు. పసలేని రిట్ వేసి పరిపూర్ణంగా నల్లమలసాగర్‌కు మద్దతు ప్రకటించాడు' అని రేవంత్ కుట్రలను వెల్లడించాడు.



చంద్రబాబుకు రేవంత్ గురుదక్షిణ చెల్లిస్తున్నడు. ఏపీ ఒత్తిడితో ఇవాళ జరుగుతున్న ఢిల్లీ మీటింగ్‌లో ఇంజినీర్లు పాల్గొంటున్నారు. ఇది పేరుకు జలవివాదాల మీటింగ్ కానీ, మన 200 టీఎంసీల నీటిని గంపగుత్తగా తరలించుకుపోయే నల్లమలసాగర్ అనే ప్రాజెక్టుకు సంబంధించిన కుట్ర. ఇలాగే గతంలో కేంద్ర జలశక్తి శాఖ నిర్వహించిన సమావేశంలో ఏపీ ఈ ప్రాజెక్టునే ఏకైక ఎజెండాగా ముందుపెట్టింది. ఇప్పుడు కూడా ఏపీ పాలకులు నల్లమలసాగర్ లింకు ప్రాజెక్టునే తెరమీదకు తెచ్చి చర్చ చేస్తున్నరు' అని హరీష్‌రావు విమర్శించారు. కేసీఆర్ హయాంలో గోదావరిలో 400 టీఎంసీలకు కేంద్రం నుంచి అనుమతులు తెచ్చారు. గోదావరి మీద 10 డీపీఆర్‌లు పంపి.. 7 ప్రాజెక్టులకు అనుమతులు సాధించారు. రెండేళ్లలో ఒక్క డీపీఆర్ పంపింది లేదు. ఒక్క అనుమతి తెచ్చింది లేదు. వార్ధా, కాళేశ్వరం మూడు టీఎంసీలకు సగం అనుమతులు వస్తే, పూర్తి చేయకుండా డీపీఆర్‌లు వాపస్ చేసింది. రేవంత్‌రెడ్డి పాలనలో డీపీఆర్‌లు వాపస్ వచ్చిన పరిస్థితి. నువు మన డీపీఆర్‌లు వాపస్ తెచ్చుకుంటవు, నల్లమలసాగర్‌కు జెండా ఊపుతవు. అలాంటి చంద్రబాబుతో దోస్తీ కట్టి, తెలంగాణకు తీరని అన్యాయం చేసేందుకు సిద్ధమైన రేవంత్ రెడ్డీ నిన్ను తెలంగాణ సమాజం క్షమించదు' అని హరీష్‌రావు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నీటిని ఒడిసిపట్టింద్రని, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి విడిచిపెట్టిండని హరీష్‌రావు మండిపడ్డారు. ఏపీ పాలకులతో కలిసి తెలంగాణకు జలద్రోహం చేస్తున్నడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి దుర్మార్గాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని హెచ్చరించారు. కేసీఆర్ పాలన గురించి ఎకనామిక్ సర్వే రిపోర్టే స్పష్టం చేసింది. తెలంగాణ అద్భుతమైన ప్రగతి సాధించింది. రెండు కోట్ల 20 లక్షల ఎకరాలు మాగాణిగా మారింది. కాళేశ్వరం, మిషన్ కాకతీయ ద్వారా అద్భుతమైన ఆయకట్టు వచ్చింది. కాళేశ్వరం ద్వారా 17 లక్షల 823 ఎకరాల స్థిరీకరణ, మిషన్ కాకతీయ ద్వారా పదిహేను లక్షల ఎకరాల ఆయకట్టు సాధ్యమైంది. 32 లక్షల ఎకరాల ఆయకట్టు బీఆర్ఎస్ సాధించింది' అని మాజీ మంత్రి చెప్పారు. 'బీజేపీ నేతలు బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇప్పటికైనా నోరు పారేసుకోవడం మానుకుంటే మంచిది. కేంద్రంలోని మీ ప్రభుత్వమే తెలంగాణ ప్రగతిపథాన్ని వివరిచింది. కళ్లు తెరవండి అనవసరంగా బీఆర్ఎస్ మీద నోళ్లు పారేసుకోకండి' అని హరీష్‌రావు బీజేపీ నేతలకు హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఢిల్లీ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేయాలని డిమాండ్ చేశారు. పాలకులకు ఢిల్లీకి, దావోస్‌కు తిరగడమే తప్ప పాలన మీద దృష్టి లేదని విమర్శించారు. బీఆర్ఎస్ సేద్యంపై దృష్టిసారిస్తే, రేవంత్ చోద్యం చూస్తున్నడని ఆరోపించారు.

# హార్వర్డ్‌వర్సిటీలో సీఎం రేవంత్ శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)

నాయకత్వం, సంఘర్షణలు, అనిశ్చితి వంటి అంశాలపై శిక్షణ పొందారు. ప్రోగ్రామ్ ముగిసిన సందర్భంగా హార్వర్డ్ అధ్యాపకులు రేవంత్ రెడ్డితో పాటు మిగిలిన 62 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అయితే భారతదేశ చరిత్రలో అధికారంలో ఉండగానే హార్వర్డ్ నుంచి ఈ రకమైన సర్టిఫికెట్ పొందిన తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రికార్డ్ సృష్టించారు.

## వెదురు కర్రలే దైవాలుగా...

# గద్దెలే గర్భగుడులుగా

(మొదటి పేజీ తరువాయి)

సమ్మక్క-సారలమ్మలకు తులాభారం సమర్పించి తల్లులను దర్శించుకున్నారు. ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత జాతరలతో పోలిస్తే ఈసారి దర్శనాలు మరింత సులభంగా, వేగంగా జరుగుతున్నాయని, భద్రత, పారిశుద్ధ్యం, వైద్య సేవలు మెరుగ్గా ఉన్నాయని భక్తులు ప్రశంసిస్తున్నారు.

## తెలంగాణ నీటి ప్రయోజనాలను

# వదులుకోం..

(మొదటి పేజీ తరువాయి)

నదీ జలాల్లో తెలంగాణ ప్రభుత్వం చుక్క నీరు కూడా వదులుకోదని.. తెలంగాణ నీటి హక్కుల కోసం సర్వశక్తులు ఒడ్డుతూ పోరాడుతున్నట్లు వివరించారు. నీటి వాటాలపై చర్చలకు తాము సిద్ధమేనని అన్నారు. ఢిల్లీ సమావేశం గురించి మాజీమంత్రి హరీశ్ రావు తెలుసుకొని మాట్లాడితే బాగుండేదని ఉత్తమ్ సూచించారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేవలం 60, 70 టీఎంసీలను మాత్రమే వ్యవసాయానికి ఉపయోగించారని.. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదని విమర్శించారు. నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేసిన బీఆర్ఎస్ నేతలు తమను విమర్శించడం విడ్డూరంగా ఉందని ఆక్షేపించారు. ఆదిత్యనాథ్ దాస్ గురించి పదేపదే మాట్లాడడం తగదన్న ఆయన... తెలంగాణ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నందుకే ఆదిత్యనాథ్ దాస్‌ను ప్రభుత్వ సలహాదారుగా పెట్టుకున్నట్లు వివరించారు. కేంద్ర జల వివాదాల పరిష్కార కమిటీ సమావేశం దాదాపు రెండు గంటల ఈ భేటీ సాగింది. ఈ అంశంపై తెలంగాణ ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జా మాట్లాడుతూ.. తెలంగాణ నుంచి 12 అంశాలు చర్చించాలని ప్రతిపాదించామన్నారు. పోలవరం నల్లమల్ల సాగర్ ప్రాజెక్టును అజెండాలో పెట్టొద్దని స్పష్టం చేసినట్లు తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య పలు జల వివాదాలు ఉన్నాయి.. కృష్ణా, గోదావరి జలాలపై అనేక అంశాలు ఉన్నాయి, అందుకే సమావేశానికి వచ్చామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఏపీ తన అజెండాను చెప్పలేదని.. తదుపరి సమావేశం సీడబ్ల్యూసీ నిర్ణయిస్తుందన్నారు.

అనంతరం.. ఈ అంశంపై తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. 'ఒక్క చుక్క నీరు కూడా వదులుకోం. ఢిల్లీలో జరిగిన మీటింగ్ గురించి హరీష్ రావు తెలుసుకుని మాట్లాడాలి.. మన నది జలాలను కాపాడుకోవడానికి ఎవరితోనైనా చర్చలకు సిద్ధం.. కానీ చుక్క నీరు కూడా వదులుకునేది లేదు.. తెలంగాణ అధికారులు.. నల్లమల సాగర్ ప్రాజెక్టును అజెండాలో పెట్టడానికి ఒప్పుకోమని స్పష్టం చేశారు.. ఇంటర్ స్టేట్ ఇష్యూలు అజెండాలో పెట్టాలని కేంద్రానికి చెప్పారు. పోలవరం.. నల్లమల సాగర్ కి అనుమతి లేదని కేంద్ర మంత్రి నాకు లేఖ రాశారు.. ఇవాళ జరిగిన మీటింగ్ లో కూడా సీడబ్ల్యూసీ ఇదే చెప్పింది.. పదేళ్లు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి కట్టిన ప్రాజెక్టు కూలింది.. ఆ నాయకులు సిగ్గుపడాలి.. పదేళ్లలో ఎస్ఎల్‌బిసి పూర్తి చేయలేదు.. డిండి ప్రాజెక్టు పూర్తి చేయలేదు..

పదే పదే అబద్దాలు చెప్పి? నిజం చేయాలని అనుకుంటున్నారు.. పదేళ్ల లో కంటే ఈ రెండేళ్లలో ఎక్కువ నీటి వినియోగం, వరి దిగుబడి వచ్చిందని ఉత్తమ్ వ్యాఖ్యానించారు.

# దానం అనర్హతపై స్పీకర్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

విచారణ చేపట్టారు. దానంపై అనర్హత వేటు వేయాలని పాడి కౌశిక్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి పిటిషన్‌లు దాఖలు చేశారు. ముందుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. దానం తరఫున న్యాయవాదులు కౌశిక్ రెడ్డిని క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. దానంపై పిటిషన్ ఎందుకు వేశారు?.. పార్టీ మారారని చెప్పేందుకు గల ఆధారాలపై పాడి కౌశిక్‌ను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తన వద్ద ఉన్న ఆధారాలను స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అందజేశారు. బీఆర్ఎస్ నుంచి దానం పోటీ చేసి ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందడం, ఆ తరువాత కాంగ్రెస్ నుంచి సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేయడం, దానం ప్రచార ఫొటోలు, వీడియోలు.. దానం కాంగ్రెస్ కండువా వేసుకున్న ఫొటోలను స్పీకర్ ముందు ఉంచారు పాడి కౌశిక్ రెడ్డి. దీంతో స్పీకర్ ఎదుట పాడి కౌశిక్ రెడ్డి విచారణ ముగిసింది. ఇక, దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై సాక్ష్యాలను అఫిడవిట్ రూపంలో దాఖలు చేశారు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి. మహేశ్వర్ రెడ్డి తరఫు న్యాయవాదులు.. స్పీకర్ ముందు హాజరయ్యారు. దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించేందుకు ఎవిడెన్స్ అఫిడవిట్‌ను పొందుపరిచానని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తాను వ్యక్తిగతంగా హాజరుకాలేనని ఆయన తెలిపారు. వ్యక్తిగతంగా హాజరు కావాలంటే సమయం కావాలని విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 20 తరువాత సమయం ఇస్తే తాను విచారణకు వ్యక్తిగతంగా హాజరవుతానని అఫిడవిట్‌లో మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. దీంతో బీజేపీ పిటిషన్‌పై ఫిబ్రవరి 18న స్పీకర్ విచారించనున్నారు. ఇక, పార్టీ ఫిరాయింపుల కేసు కీలక దశకు చేరుకుంది. ఇప్పటివరకూ పది మంది ఎమ్మెల్యేలపై ఆరోపణలు రాగా.. ఎనిమిది మందికి సంబంధించిన విచారణ పూర్తి అయ్యింది. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి విచారణ జరగాల్సి ఉండగా... దానంను స్పీకర్ విచారించారు. దానం చెప్పే విషయాలను స్పీకర్ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. గతంలో ఎనిమిది మంది ఎమ్మెల్యేల విచారణ సమయంలోనూ ఇదే జరిగింది. విచారణ సమయంలో ఏ పార్టీలో ఉన్నారనే విషయాన్ని ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కుంటున్న ఎమ్మెల్యేలను స్పీకర్ ప్రశ్నించగా.. వారంతా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని సమాధానం ఇచ్చారు. ఇక దానం నాగేందర్ కూడా మొన్నటి వరకు తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, అవసరమైతే ఉపఎన్నికకు వెళ్లేందుకు సిద్ధమని ప్రకటించారు. అయితే గత రెండ్రోజులుగా దానం యూటర్న్ తీసుకున్న పరిస్థితి. తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, పార్టీకి ఇంకా రాజీనామా చేయలేదని చెప్పుకొచ్చారు. స్పీకర్ తనపై అనర్హత వేటు వేస్తే.. ఉప ఎన్నికకు సిద్ధమని దానం పదేపదే చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# కేసీఆర్‌కు సిట్ షాక్

(మొదటి పేజీ తరువాయి)

అయితే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విచారణకు హాజరుకాలేనని సిట్ అధికారులకు కేసీఆర్ లేఖ రాశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లోనే విచారించాలని అధికారులకు సూచించారు. అలాగే భవిష్యత్‌లోనే ఎలాంటి నోటీసులైనా.. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ అడ్రస్‌కే పంపాలని విన్నవించారు. అయితే కేసీఆర్ వినతిపై న్యాయనిపుణులతో చర్చించిన సిట్ ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న అభ్యర్థనను తిరస్కరించింది. అలాగే ఫిబ్రవరి 1న మధ్యాహ్నం 3గంటలకు బంజారాహిల్స్ నందినగర్లోని కేసీఆర్ నివాసంలో విచారిస్తామని నోటీసు జారీ చేసింది. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు. మరో రోజు విచారణకు పిలిస్తే తప్పకుండా హాజరవుతానని, విచారణ కోసం వేరే తేదీ నిర్ణయించాలని సిట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కేసీఆర్‌ను ఎక్కడ విచారించాలనే దానిపై సిట్ అధికారులు ఈ రోజు సమావేశం నిర్వహించి, న్యాయ నిపుణులతో చర్చించారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్‌ను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే విచారించాలని నిర్ణయించారు.

# జనసంద్రమైన మేడారం

(మొదటి పేజీ తరువాయి)

హాజరై.. వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈనె 28న ప్రారంభమైన ఈ జాతర.. 31న ముగియనుంది. ఇంకో వైపు జాతరలో జరుగుతున్న పలు ప్రాంతాల్లో గురువారం రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో భక్తులు తీవ్ర అసహనానికి లోనయ్యారు. అదే సమయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కూడా అక్కడే ఉన్నారు. ఆయన కారు అద్దాలతో పాటు స్థానిక షాపులను భక్తులు ధ్వంసం చేశారు. అలాగే భక్తుల రద్దీని నియంత్రించడంలో పోలీసులు నిర్లక్ష్యం వహించారని.. వారంతా వీవీఐపీలు, పోలీస్ కుటుంబాల సేవల్లో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో జాతరకు వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ÷శిడారం ఉత్సవాల్లో భాగంగా బుధవారం.. సారలమ్మ, గురువారం.. సమ్మక్కలు గద్దెపైకి చేరుకున్నారు.

దీంతో మేడారం జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతమై నట్లయింది. గురువారం అర్ధరాత్రి నుంచి వనదేవతలకు భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. గురువారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జువెల్ ఓరమ్ మేడారం విచ్చేసి.. గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతరకు వీఐపీలు, వీవీఐపీలు భారీగా తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సారథ్యంలో 25 మంది ఐపీఎస్‌లు అక్కడి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరుపుకునే ఈ జాతరకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది మేడారం తరలివస్తున్నారు.

## తెలంగాణ రైజింగ్ 2047

# లక్ష్యాల సాధనకు కృషి

(మొదటి పేజీ తరువాయి)

స్థితిగతులు, రైతులకు అందుతున్న సేవలు, సాగునీటి లభ్యత, విత్తనాలు?ఎరువుల సరఫరా, పంటల దిగుబడి, అలాగే సహకార శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. రాబోయే సాగు కాలానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు తగినంతగా అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను సి.ఎస్ ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా స్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సహకార సంఘాల పనితీరు, రైతు సహకార సంఘాల ఆర్థిక స్థితి, రుణాల పంపిణీ పై సమీక్ష చేశారు. సహకార సంఘాలను మరింత పటిష్టం చేసి రైతులకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పారదర్శకతతో కూడిన వ్యవస్థను అమలు చేయాలని, రైతుల విశ్వాసాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలవుతున్నాయా లేదా అన్నదానిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, సమస్యలు ఎదురైన చోట వెంటనే పరిష్కరించాలని సి.ఎస్ స్పష్టం చేశారు.పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్యశాఖ : అనంతరం పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్యశాఖలపై సి.ఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పశుసంవర్ధక రంగం అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, డెయిరీ రంగంలో ఉత్పత్తి పెంపు, రైతులకు మెరుగైన ఆదాయం కల్పించడంపై చేపట్టిన కార్యక్రమాలు, మత్స్యశాఖ ద్వారా మత్స్యకారుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాల పురోగతిని ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. వైద్య సేవలను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, పశు ఆరోగ్య శిబిరాల నిర్వహణను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పశువుల వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, టీకాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. డెయిరీ అభివృద్ధి అంశంలో పాల సేకరణ, శీతలీకరణ కేంద్రాల సామర్థ్యాన్ని పెంచాలని, చిన్న, సన్నకారు పాడి రైతులకు లాభదాయకంగా ఉండే విధంగా విధానాలు రూపొందించాలని పేర్కొన్నారు. సహకార డెయిరీ సంస్థల పనితీరును మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మత్స్యశాఖ సమీక్షలో, చేపల ఉత్పత్తి పెంపు, చెరువులు, కుంటలు, మల్లన్న సాగర్, కొండపోచమ్మ, మిడ్ మానేరు, పాలేరు తదితర జలాశయాల్లో చేపల పెంపకం పై కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. మత్స్యకారులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, మత్స్యకారుల సంక్షేమ పథకాలు సమయానికి లబ్దిదారులకు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా పనిచేయాలని, ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో అలసత్వం వహించకూడదని సి.ఎస్ స్పష్టం చేశారు. నిర్దేశిత లక్ష్యాల సాధనకు క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని సూచించారు. పర్యావరణం, అటవీ, కాలుష్య నియంత్రణ మండలి : ఈ సమావేశంలో శాఖల వారీగా అమలు చేస్తున్న పథకాలు, పురోగతి, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై సి.ఎస్ సమగ్రంగా సమీక్షించారు. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, అటవీ విస్తీర్ణం పెంపు, జీవ వైవిధ్య సంరక్షణ, వాతావరణ మార్పుల ప్రభావం తగ్గింపు దిశగా చేపడుతున్న చర్యలపై అధికారులు సి.ఎస్ కు వివరించారు.

# ఐపిఎస్ అధికారిపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు

**క్షమాపణలు చెప్పాలని అధికారుల సంఘం డిమాండ్**

**బేషరతుగా క్షమాపణలు చెప్పిన కౌశిక్ రెడ్డి**

హైదరాబాద్,జనవరి30 (అక్షరగళం): తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఎవరినీ ఉద్దేశ్యపూర్వకంగా అన్న మాటలు కాదు.. మనోభావాలు దెబ్బతింటే క్షమాపణలు చెబుతున్నాను. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్బలంతో నాపై, నా కుటుంబంపై రాజకీయ కక్షకు తెగబడ్డారు. పోలీసులు, అధికా రులు అంటే నాకు ఎంతో గౌరవం ఉంది. కానీ కొందరు.. మేము సమ్మక్క జాతరకు వెళ్తున్న క్రమంలో అడ్డుకొని, తీవ్ర ఒత్తిడికి గురి చేశారు. ఆ ఫ్రస్టేషన్, ఒత్తిడిలో తెలియకుండా నోరు జారాను. అంతే తప్ప ఉద్దేశ్య పూర్వకంగా అన్న మాటలు కావు. నా మాటలతో ఎవరివైనా మనోభావాలు దెబ్బతింటే వారికి నా క్షమాపణలు తెలియజేస్తున్నాను. ఈ విషయంలో కొందరు పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని అందరిని వేడుకుంటున్నాను.' అని అభ్యర్థిస్తూ కౌశిక్ రెడ్డి వీడియో విడుదల చేశారు. గురువారం నాడు వీణవంకలోని స్థానిక సమ్మక్క సారలమ్మ జాతరకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కుటుంబ సమేతంగా వెళ్లారు. ఆ సమయంలో పోలీసులకు, కౌశిక్ రెడ్డికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సహనం కోల్పోయిన కౌశిక్ రెడ్డి.. ఐపీఎస్ అధికారిని మతం పేరుతో దూషించారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ఐపీఎస్ అధికారుల సంఘం.. కౌశిక్ రెడ్డి తీరును తీవ్రంగా ఖండించింది. ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని.. వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో స్పందించిన కౌశిక్ రెడ్డి.. పోలీసులకు క్షమాపణలు చెబుతూ ఎక్స్ వేదికగా వీడియో విడుదల చేశారు. తన వ్యాఖ్యల పట్ల వివరణ ఇచ్చారు. తన క్షమాపణల అనంతరం ఈ వివాదాన్ని ఇక్కడితో ముగించాలని కౌశిక్ రెడ్డి కోరారు. అయితే ఐపీఎస్ అధికారిపై బీఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఐపీఎస్ అధికారుల అసోసియేషన్ పేర్కొంది. మతం పేరుతో ఆరోపణలు చేయడం దారుణమని చెప్పుకొచ్చింది. కరీంనగర్ సీపీ గౌస్ ఆలంపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. విధుల్లో నిబద్ధతతో పనిచేస్తున్న అధికారిపై వ్యక్తిగత దాడి చేశారని అసోసియేషన్ మండిపడింది. మత మార్పిడుల ఆరోపణలకు ఎలాంటి ఆధారాలూ లేవని తెలంగాణ ఐపీఎస్ అధికారుల అసోసియేషన్ స్పష్టం చేసింది. ఈ ఘటన సివిల్ సర్వీస్ అధికారుల మనోబలాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని తెలిపింది. ఎమ్మెల్యే ప్రవర్తనపై తక్షణ విచారణకు డిమాండ్ చేసింది.



ఎమ్మెల్యే నుంచి బహిరంగ క్షమాపణ కోరింది. ప్రస్తుతం పనిచేస్తున్న అధికారి మతమార్పిడికి ప్రయత్నిస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తూ.. అతని మతం గురించి చేసిన ఆరోపణలతో తీవ్రంగా కలత చెందుతున్నామని పేర్కొంది. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ క్రమంలో కౌశిక్ రెడ్డి క్షమాపణలు తెలిపారు.




తెలుగు దినపత్రిక https://aksharagalam.com

అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

తెలంగాణ రౌండప్


# ప్రశాంతంగా బార్ కౌన్సిల్ ఎన్నికలు

**ఆమనగల్లు, జనవరి 30 (అక్షర గళం):** ఆమనగల్లు పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలు శుక్రవారం ప్రశాంతంగా నిర్వహించారు. ఆమనగల్లు బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఎన్నికల అధికారి అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో, కోర్టు సూపరింటెండెంట్ మురళీధర్ పర్యవేక్షణలో పోలింగ్ జరిగింది. ఓటు హక్కు కలిగిన న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది లక్ష్మణ శర్మ, న్యాయవాదులు తదితరులు ఉన్నారు.



ఓటు హక్కు వినియోగించుకున్న బార్ అధ్యక్షుడు యాదిలాల్



గాంధీజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఆర్యవైశ్య నాయకులు

# మహాత్ముడి మార్గం అనుసరణీయం

**- ఆర్యవైశ్య జిల్లా ఉపాధ్యక్షుడు రామ్మోహన్**

**ఆమనగల్లు, జనవరి 30 అక్షర గళం):** జాతిపిత మహాత్మా గాంధీ ఆదర్శనీయుడని రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు వీర బొమ్మ రామ్మోహన్ అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతిని ఆమనగల్లు పట్టణ కేంద్రంలో రామ్మోహన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పాత్ర మరువలేనిదన్నారు. అహింస, సత్యం, ధర్మం, నీతి నిజాయితీ లాంటి విషయాల్లో ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు.

కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు మండెం చంద్రశేఖర్, మాజీ కోప్షన్ సభ్యులు శ్రీధర్, కొరివి వెంకటయ్య, బి వెంకటేశం, శ్రీనివాస్, శ్రవణ్, కొండల్ రెడ్డి, డాక్టర్ బి. శ్రీనివాస్, క్రాంతి కుమార్, పెండ్యాల నాగరాజు, యాదగిరి, ఎన్ఆర్ ప్రభాకర్, జే వాసు తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

**- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి**

**ఆమనగల్లు, జనవరి 30 (అక్షర గళం):** పేదలకు ఆపత్కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) వరంలా ఉపయోగపడుతోందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మాడుగుల మండలం నల్లచెరువు గ్రామానికి చెందిన మెట్టు వెంకటయ్య కు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన 18,000 చెక్కును శుక్రవారం స్థానిక నాయకులతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా గోలీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ట జయమ్మ యాదయ్య, మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి, ఫిరోజ్ నగర్ గ్రామ సర్పంచ్ శ్రీను, బ్రాహ్మణపల్లి సర్పంచ్ తిరుపతయ్య, యాదగిరి రెడ్డి, ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్, ఉప సర్పంచ్ వెంకటయ్య, వార్డు సభ్యులు కొములయ్య, యువకులు మల్లేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనలో కానరాని అభివృద్ధి

బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జైపాల్ యాదవ్

**- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**ఆమనగల్లు, జనవరి 30 (అక్షర గళం):** అమలు కాని హామీలతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎక్కడా అభివృద్ధి కానరావట్లేదని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ విమర్శించారు. గురువారం సాయంత్రం పట్టణ కేంద్రంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎంగలి శ్రీధర్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆమనగల్లు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకు మాత్రమే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రారంభోత్సవాలు చేపట్టారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటర్ల మద్ద తుగా నిలువాలని కోరారు.

కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు పత్యనాయక్, నాయకులు పాపిశెట్టి రాము, ఎంగలి రఘు, సయ్యద్ ఖలీల్ నిరంజన్ గౌడ్, యూత్ వింగ్ అధ్యక్షుడు వద్దే వెంకటేష్, ముక్కెరి కృష్ణయ్య, సైదులు గౌడ్, వరికుప్పల గణేష్, రమేష్, మహేష్ నేత, రమేష్ నాయక్ నాగిళ్ళ జగన్, యాదయ్య, శ్రీశైలం, కిరణ్, శివ, చలిచీమల సతీష్, రహీం తదితరులు ఉన్నారు.

# గాంధీజీ అడుగు జాడల్లో నడుద్దాం

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**ఆమనగల్లు, జనవరి 30 (అక్షర గళం):** మహాత్మా గాంధీజీ అడుగు జాడల్లో నడుద్దామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మహాత్ముడి వర్ధంతి సందర్భంగా ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని శుక్రవారం గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. గాంధీజీ జీవనమే జాతికి సందేశమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, ఆదివాసీ రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, చెన్నారెడ్డి, సర్పంచ్ పాలకుర్ల కర్ణాకర్ గౌడ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామ్మోహన్, ఖాదర్ ఖాద్రి, బీక్య నాయక్, కాలే మల్లయ్య, అభినవ్ రెడ్డి, అవ్వారి



గాంధీజీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు

శివలింగం, అబ్దుల్ అలీమ్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బిచ్య నాయక్, మెకానిక్ బాబా, సుమన్, రఫీ, నాజర్, దేవరశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడలను వినియోగించుకోవాలి

**- ఎంపీడీఓ కుసుమ మాధురి**

**ఆమనగల్లు, జనవరి 30 (అక్షర గళం):** సీఎం కప్ క్రీడలను యువత, విద్యార్థులు వినియోగించు కోవాలని ఆమనగల్లు ఎంపీడీఓ కుసుమ మాధురి ఆకాం క్షించారు. మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో సర్పంచ్ శ్రీలత ఆధ్వర్యంలో సీఎం కప్ 2026 మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఎంపీడీఓ కుసుమ మాధురి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులు, భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.

యువత క్రీడల్లో పాల్గొని ప్రతిభ చాటి బంగారు ప్రతిభావంతులకు ప్రభుత్వం నగదు పారితోషికంతో పాటు సర్టిఫికెట్లు, పతకాలు అందిస్తుం దని చెప్పారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి పాండు, పంచాయతీ అధికారి లక్ష్మణ్, ఆయా గ్రామాల సర్పంచులు మండ్లి రాములు, శ్రీను, ఉప సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




సీఎం క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ కుసుమ మాధురి



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న తల్లోజు ఆచారి

# మున్సిపాలిటీల్లో బీజేపీ జెండా ఎగురవేస్తాం

**- సభ్యుడు తల్లోజు ఆచారి**

**ఆమనగల్లు, జనవరి 30 (అక్షర గళం):** ఆమనగల్లు మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగురవేస్తామని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిధిలోని గుర్రం గుట్ట కాలనీలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ శుక్రవారం ఆచారి సమ క్షంలో కమలం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. దేశం బీజేపీతోనే అభివృద్ధి జరుగుతుందని, అందరూ బీజేపీ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్ సింగ్, యాదమ్మ, నరేందర్, పాతకోట శ్రీశైలం, గంగా రవి గౌడ్, తోట ఆనంద్, కోటి, ఆనంద్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన దశరథ్ నాయక్

**ఆమనగల్లు, జనవరి 30 (అక్షర గళం):** కడ్తాల్ మండలం నార్లకుంట తండా గ్రామ పంచాయతీకి చెందిన కేతావత్ సోమ్లా గురువారం సాయంత్రం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ కేతావత్ సోమ్లా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం తెలిపారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామ్ చంద్ నాయక్, మాజీ సర్పంచ్ పూజా దేవా, మాజీ ఉప సర్పంచ్ రాములు, నాయకులు భాస్కర్, వినోద్, శీను తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న దశరథ్ నాయక్

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**- సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ అందజేత**

**వెల్దండ, జనవరి 30 (అక్షర గళం):** వెల్దండ మండల కేంద్రానికి చెందిన దాసపత్రి సరస్వతి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను వార్డు నెంబర్ సభ్యులు ముదిగొండ రమేష్ పురుషోత్తం చారి మారేపల్లి శ్రీను రంగనాథం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి హమీద్ మట్ట నిరంజన్ గౌడ్ సుధాకర్ బడక రామకృష్ణ తుంగ శీను మట్ట రవి గౌడ్ మట్ట శేఖర్ గౌడ్ మట్ట మహేష్ ఈదులపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.





# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు కానుగుల జోగయ్య**

**వెల్దండ జనవరి 30 (అక్షర గళం):** వెల్దండ మండల కేంద్రానికి చెందిన దాసపత్రి సరస్వతి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు కానుగుల జోగయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు కానుగుల జోగయ్య ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లింగం మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్ బండోని పల్లి మాజీ సర్పంచ్ అంజయ్య వార్డు నెంబర్ సభ్యులు జంగిలి ఆనంద్ శేఖర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ సింగ్ మట్ట రఘు గౌడు జంగిలి రవికుమార్ వెంకటయ్య సురేష్ అనిల్ కుమార్ రాములు నరసింహా తదితరులు పాల్గొన్నారు





నామినేషన్ దాఖలు చేసిన పద్మ జగదీశ్



ర్యాలీ నిర్వహించిన 4వ వార్డు అభ్యర్థి ఖాదర్ ఖాద్రి



నామినేషన్ దాఖలు చేసిన తల్లోజు ఆచారి సతీమణి గీత



నామినేషన్ దాఖలు చేసిన దుడ్డు అంజనేయులు యాదవ్



భారీ ర్యాలీ నిర్వహించిన అభ్యర్థులు కండె హరిప్రసాద్, తల్లోజు గీత



నామినేషన్ అనంతరం కాంగ్రెస్ నాయకులు

# పోలింగ్ కేంద్రాల పరిశీలించిన డీసీపీ

**ఆమనగల్లు, జనవరి 30 (అక్షర గళం):** ఆమనగల్లు మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలను మహేశ్వరం డీసీపీ నారాయణరెడ్డి, ఏసీపీ జానకి రెడ్డి పరిశీలించారు. పోలింగ్ ఏర్పాట్లు,భద్రతా చర్యలను సమీక్షించి అధికారులకు సూచనలు చేశారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీసు యంత్రాంగం పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటుందన్నారు.

### ఆమనగల్లులో 109 నామినేషన్లు

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డుకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ ముగిశాయి. శుక్రవారం చివరి రోజు 60 నామినేషన్లు దాఖలయ్యాయి. మున్సిపల్ కమిషనర్ శంకర్ నామినేషన్ల స్వీకరణను ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థులు, పార్టీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మొదటి రోజు 8, రెండవ రోజు 41, మూడవరోజు 109కి పెరిగింది.



నామినేషన్ దాఖలు చేసిన సునీత ప్రశాంత్ నాయక్



నామినేషన్ దాఖలు చేసిన దుడ్డు కృష్ణ యాదవ్

# ఆర్యవైశ్యులను విస్మరించిన పార్టీలను బొంద పెడతాం..

- మున్సిపల్ ఎన్నికల్లో ఆర్యవైశ్యులంతా నోటా కే ఓటు వేయాలి.
- ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు బుద్ధి చెబుతాం.
- ఆర్యవైశ్యుల సత్తా చూపుతాం.
- ఇండిపెండెంట్ అభ్యర్థి దాచేపల్లి శ్రీనివాసులకు అండగా నిలబడతాం..
- ది కల్వకుర్తి ఆర్యవైశ్య మహాసభ!



**కల్వకుర్తి, జనవరి 30(అక్షరగళం):** ఆర్యవైశ్యులకు మున్సిపల్ ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వని పార్టీలకు ఆర్యవైశ్యులంతా సంఘటితంగా ఏకతాటిపై మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పార్టీలను బొంద పెడతామని నోటాకు ఓటు వేస్తామని ఆర్యవైశ్యులను రాజకీయంగా అనుగదొక్కుతున్నారని కేవలం తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆర్యవైశ్యులతో అన్ని సహాయ సహకారాలు తీసుకుంటూ ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు అవకాశం ఉన్నచోట ప్రాధాన్యత ఇవ్వకుండా విస్మరిస్తున్నారని కల్వకుర్తి ఆర్యవైశ్య మహాసభ సంఘం నాయకులు తీవ్రస్థాయిలో ప్రధాన రాజకీయ పార్టీలపై విమర్శలు చేశారు.

శుక్రవారం కల్వకుర్తి ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కల్వకుర్తి 17వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దాచేపల్లి శ్రీనివాసులకు మద్దతుగా కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఆయా రాజకీయ పార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఆర్యవైశ్యులను ప్రధాన పార్టీలు పట్టించుకోకపోవడం సూచనీయమని విమర్శించారు.

ఈ సందర్భంగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దాచేపల్లి శ్రీనివాసులకు అండగా ఉంటామని ప్రతి వార్డులో దిమ్మ తిరిగేలా ప్రధాన పార్టీలకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. దాచేపల్లి శ్రీనివాసులు విజయం కోసం కల్వకుర్తి ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలుపుతూ గెలుపు కోసం ఏకతాటిగా ఆర్యవైశ్యులంతా కలిసి ఆ వార్డులో ప్రచారం చేసి దాచేపల్లి శ్రీనివాసులను గెలిపించి ఆర్యవైశ్యుల సత్తా ఏంటో తడాఖా చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల మహాసభ అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్ పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్ కల్వ మనోహర్ వీరబొమ్ము సురేష్ గంప శ్రీనివాసులు సంబు ముత్యాలు పిఎస్ఎన్ గుప్తా పూరి వజ్రలింగం ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

**కల్వకుర్తి, జనవరి 30(అక్షరగళం):** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం కల్వకుర్తి వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు సిద్ధి వెంకట సూర్యప్రకాష్ రావు ఆదేశాల మేరకు వాసవి క్లబ్ భవనంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పరిసరాలను పరిశుభ్రంగా చేపట్టారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్ చిదిరే శ్రీనివాస్ క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ గుగ్గిల శంకరయ్య వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం హరీష్ సాయి లక్ష్మి వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి గోవిందు సంతోష్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# పారాయణంలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి చీర బహుమతి

**ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు.**

**కల్వకుర్తి, జనవరి 30(అక్షరగళం):** కల్వకుర్తి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవాలయంలో శుక్రవారం సందర్భంగా ఆలయంలో 11 గంటలకు మహిళా భక్తులు




పారాయణం చేశారు. అనంతరం పారాయణంలో పాల్గొన్న భక్తులకు ఆలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు చేతుల మీదుగా లక్కీ డిప్ తీసి ఒక్కరికి (రాధ) అమ్మవారి చీరను బహుమతిగా రమేష్ బాబు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఒక లక్కీ డిప్ ద్వారా పారాయణానికి వచ్చిన మహిళలకు లక్కీ డి ద్వారా ఒక చీర అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ఆదర్శప్రాయుడు రుక్మంగాధర్ రెడ్డి మృతి కల్వకుర్తి ప్రాంతానికి తీరని లోటు

**సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.**

**కల్వకుర్తి, జనవరి 30(అక్షరగళం):** విశ్రాంత అధ్యాపకుడు అన్నం రుక్మంగాధర్ రెడ్డి పాలమూరు ప్రసిద్ధ కవులలో ఒకరుగా అనేక రచనలు చేసి ఈ ప్రాంతానికి ఎంతోమందికి గురువర్యులుగా సేవలందించి అందరి మదిలో తెలుగు సాహిత్య ప్రియ శిష్యులను సంపాదించుకున్న సాహితీ వేత్త అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టాస్క్ సిఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని వెల్దండ మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్ లో నిర్వహించిన సంతాప సభకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరయ్యారు. సంతాప సభలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూలమాలలతో నివాళులు అర్పించి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.



అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ చాలామంది తెలుగు సాహిత్య ప్రియ శిష్యులను రుక్మంగాధర్ రెడ్డి సంపాదించుకున్నారని కొనియాడారు. తన తల్లి కూడా రుక్మంగాధర్ రెడ్డి శిష్యురాలని గుర్తు చేసుకున్నారు. ఎంతోమందికి ఆయన జీవితం ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన ఆశయాలను సాహిత్యాన్ని రేపటి తరానికి అందించాలని ఎంతోమందికి ఆయన జీవితం ఆదర్శప్రాయం అని అన్నారు.



# జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడల్లో పయనిద్దాం

**కల్వకుర్తి ఆర్యవైశ్య మహాసభ నాయకులు..**

**కల్వకుర్తి, జనవరి 30(అక్షరగళం):** జాతిపిత మహాత్మా గాంధీ అహింస మార్గాన్ని అనుసరిద్దామని ఆయన అడుగుజాడల్లో పయనిద్దామని కల్వకుర్తి ఆర్యవైశ్య మహాసభ నాయకులు అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కల్వకుర్తిలోని గాంధీనగర్ పాత మున్సిపల్ కార్యాలయం బస్టాండ్ ఆవ రణలో ఆర్యవైశ్య సంఘం అవొప ఆధ్వర్యంలో గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా జాతిపిత మహాత్మా గాంధీకి జై అని నినాదాలను హోరెత్తించారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు గంధం కిరణ్ ప్రసాద్ పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్ వీరబొమ్ము సురేష్ దాచేపల్లి శ్రీనివాసులు దాచేపల్లి మనోహర్ గంప శ్రీను వెంకటేష్ పూరి రమేష్ పిఎస్ఎన్ గుప్తా పూరి వజ్రలింగం ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



# సంపాదకీయం..

## పత్తి రైతులపై నిబంధనల కత్తి!

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు చిత్తవుతున్నారు. రైతులు ఆనందంగా తమ పంటలను అమ్ముకున్నా మన్న భరోసాలో లేరు. ధాన్యం ఏదైనా దైన్యంగానే గడుపుతున్నారు. ముఖ్యంగా తెల్లబంగారం పండిస్తున్న రైతులు తెల్లమొహం వేయాల్సి వస్తోంది. పత్తి కొనుగోలులో రైతులకు సిసిఐ నిబంధనలు తీవ్ర ప్రతిబంధకం గా మారాయి.అమెరికా టారిఫ్ యుద్ధం నేపథ్యంలో భారత రైతుల ప్రయోజనాలను ఎట్టిపరిస్థితుల్లో కాపాడి తీరుతానని ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ పత్తిపై దిగుమతి సుంకాన్ని 11 శాతం నుంచి సున్నాకు తగ్గించడం రైతుకు చివరి శరాఘాతమైంది. దీని ఫలితంగా అమెరికా, బ్రెజిల్ నుంచి విదేశీ పత్తి వరదలా వచ్చిపడుతుంటే స్వదేశీ పత్తి ధర లేక వెలవెలబోతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి కొనుగోళ్ల సమస్యపై పూర్తి అలసత్వం చూపుతున్నాయి. సీసీఐ రెండుసార్లు టెండర్లు పెడితే మిల్లుల యాజమాన్యాలు ఎగ్గొట్టాయి. దాంతో విధిలేక మూడోసారి పిలవాల్సి వచ్చింది. వీటన్నిటి ఫలితంగా సిరులు తెస్తుందనుకున్న తెల్ల బంగారం రైతుల నడ్డి విరుస్తోంది. ఆశలు కోల్పోయిన పత్తి రైతులు పంటలను తగులబెడుతున్నారు. అన్నిరకాలుగా ఆశలు అడుగంటడంతో పత్తి రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సి వచ్చింది. ప్రైవేటు వ్యాపారుల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపే ప్రేమలో లేశమైనా రైతుల మీద చూపితే ఈ పరిస్థితి వచ్చేది కాదు. పత్తి విక్రయానికి అనేక ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఇ-క్రాప్‌లో నమోదు నమోదై ఉండాలి. దీంతోపాటు రైతు సేవా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వద్ద పేరు



నమోదు చేసుకోవాలి. సిఎం యాప్, కపాస్ కిసాన్ యాప్‌లో పేర్లు నమోదు చేశాక సమీప కొనుగోలు కేంద్రంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకొని వెళ్లాలి. ఎనిమిది శాతం నుంచి 12 శాతం తేమ ఉంటే మూడు కేజీలు తరుగు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. 12 శాతం మించి తేమ ఉంటే కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాప్‌లో స్లాట్ బుకింగ్ నిబంధన, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వల్ల పత్తిని అమ్ముకునేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎకరాకు ఏడు క్వింటాళ్లను మాత్రమే కొనాలన్న నిబంధన రైతులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఎకరాకు గరిష్టంగా 12 నుంచి 15 క్వింటాళ్లు దిగుబడి వచ్చే అవకాశం ఉండగా, మొత్తం దిగుబడిలో సగం కొనుగోలు చేస్తే మిగతా పత్తి ఎక్కడ అమ్ముకోవాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. తేమ శాతం ఎనిమిది నుంచి 12 శాతం వరకు ఉన్నా కనీస మద్దతు ధర రూ.8,110 ఇవ్వడం లేదని రైతులు చెబుతున్నారు. అంతే కంటే ఎక్కువగా తేమ శాతం ఉంటే కొనుగోలు చేయడం లేదు. ఆరబెట్టి తీసుకురావాలని అధికారులు తెగేసి చెప్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతోపాటు ప్రస్తుతం మంచు కురుస్తున్నందున 15 నుంచి 18 శాతం వరకు తేమ శాతం ఉన్నా అనుమతించాలని రైతులు కోరుతున్నారు. ఆరబెట్టుకునేందుకు తగిన స్థలం లేదని చెప్తున్నారు. పత్తి కొనుగోలుకు కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకోవాలనే నిబంధనను రద్దు చేయాలని కోరుతున్నారు. ఇలా రైతన్నలను అడుగడుగునా ఇబ్బందులు పెడుతున్నాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనలతో మభ్య పెట్టడం తప్ప క్షేత్రస్థాయి సమస్యలను పట్టించుకోవడం లేదు.. ఏ సాయం అందకపోయినా, సొంతంగా పెట్టుబడి సమకూర్చుకొని, ఆరుగాలం కష్టపడి పంట పండించి అమ్ముదామని మార్కెట్‌కు పోతే కొనేవారు కరువు. దీని ఫలితంగా అన్నదాతలు, మరీ ముఖ్యంగా పత్తి రైతులుచిత్తవుతున్నారు. మద్దతు ధర అస్థిరంగా ఉండటం, ప్రకటించిన ధర కూడా ఇవ్వకపోవడం రైతులపాలిట శాపంగా మారుతున్నది. ఇటు రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి, అటు కేంద్రప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరి కారణంగా పత్తి రైతు పరిస్థితి అగమ్మగోచరంగా తయారయ్యింది. పత్తి కొనుగోలు విషయంలో రైతులకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ అడుగడుగునా కొర్రీలు వేస్తున్నది. గతేడాది మద్దతు ధర క్వింటాలుకు రూ.7,521 కాగా రైతుకు దక్కింది రూ.5,500 మాత్రమే. అంటే రూ.2,000 కోత కింద పోయింది. ఈ ఏడాది మద్దతు ధర రూ.8,100కు పెంచినట్టు చెప్తున్నప్పటికీ రైతు చేతికి వచ్చేది రూ.6,000 మాత్రమే. సీసీఐ స్వయంగా మద్దతు ధర పూర్తిగా చెల్లించనప్పుడు ప్రైవేటు వ్యాపారి మాత్రం ఎలా చెల్లిస్తాడని రైతులు వాపోతున్నారు. గతంలో పత్తి కొనుగోళ్లలో జరిగిన అవకతవకల నివారణకు సీసీఐ ప్రవేశపెట్టిన నిబంధనలపై జిన్నింగ్ మిల్లులు తీవ్రంగా ప్రతిఘటిస్తుండటంతో పత్తి కొనుగోళ్లకు అడ్డంకులు ఏర్పడ్డాయి. టెండర్ల ప్రక్రియకు బ్రేకులు పడి పత్తి రైతు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డాడు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో విలవిలలాడుతున్న పత్తి రైతుకు యాప్ రూపంలో మరో గండం వచ్చిపడింది. కపాస్ కిసాన్ యాప్ ద్వారానే కొనుగోళు జరుపుతామని సీసీఐ షరతు పెట్టింది. చాలామంది రైతుల వద్ద ఇప్పటికీ స్మార్ట్ ఫోన్లు లేవు. పైగా రాష్ట్రమంతటా, ముఖ్యంగా పత్తిరైతులు ఎక్కువగా ఉండే ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో సరైన మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో లేదు. దీంతో రిజిస్ట్రేషన్ నుంచి అమ్మకం దాకా సమస్యలు వెన్నాడాయి. యాప్ కనెక్ట్ కాకపోతే ప్రైవే టు వ్యాపారులే గతి అనే పరిస్థితి నెలకొన్నది. ఈలోగా వానలు, వరదలు ముంచెత్తడంతో పత్తిబేళ్లు తడిసి అసలుకే ఎసరు వస్తున్నది. ఇంకోవైపు ఎకరాకు సగటున 13 క్వింటాళ్లు కొంటామన్న సీసీఐ చివరి నిమిషంలో చెప్పాపెట్టకుండా ఎకరాకు 7 క్వింటాళ్లకు తగ్గించడంతో రైతుల నెత్తిన పిడుగుపడింది. తేమ శాతం ఎక్కువగా ఉందనో, రంగు మారిందనో ఇష్టారాజ్యంగా ధర చెల్లిస్తున్నారు. ఇప్పుడు 12 శాతం ఉంటేనే నాసిరకం అంటూ ధర తగ్గిస్తున్నారు. పంట దిగుబడి సమయంలో, మార్కెట్‌కు తరలించే సమయంలో వర్షాలు, తుఫానులు రావడం తెలిసిందే. తద్వారా తేమశాతం కొంచెం పెరగడమూ సహజమే. ఈ నేపథ్యంలో రైతు పట్ల కనీస సానుభూతితో వ్యవహరించ కుండా కొర్రీలతో చుక్కలు చూపించడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. ఇతర రాష్ట్రాల్లోనూ యాప్ కారణంగా పత్తి రైతులు యాతనలు పడ్డారు. పంజాబ్ రైతులైతే ఈ యాప్ తమకొద్దని తిరస్కరించారు.

ఈ క్రమంలో దేశంలో పత్తి మార్కెట్ తీవ్రమైన కుదుపులు ఎదుర్కోవడం కారణంగా పత్తి పండింఏ రైతులకు శరాఘాతంగా మారింది. దీనిపై కేంద్రం వెంటనే స్పందించి, దేవీయంగా పత్తి రైతులను ప్రోత్సహించాల్సి ఉంది.

### సిసిఐ నిబంధనల మార్పు

పత్తి కొనుగోలుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రూపొందించిన నిబంధనలు సడలించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా ఇప్పటి వరకు సానుకూల స్పందన రాలేదు. కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వంలో కీలకంగా ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంలో రైతులకు సంబంధించి అనేక విజ్ఞప్తులు చేసినా ఫలితం కనిపించడం లేదు. ఈ ఏడాది మార్చిలోనే మిర్చి రైతులకు సాయం అందిస్తామని చెప్పిన కేంద్రం ఒక్క రూపాయి కూడా కేటాయించ లేదు. ధరలు తగ్గి ఒక్కో రైతు సగటున రూ.లక్ష వరకు నష్టపోయారు. కానీ, ఇటీవల గుంటూరు వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాత్రం రాష్ట్రంలో మిర్చి రైతులను ఆదుకున్నామని గొప్పగా ప్రకటించారు. తాజాగా, రాష్ట్రంలో 11 మార్కెట్ కమిటీల పరిధిలో 64 జిన్నింగ్ మిల్లుల్లో



కొనుగోలు కేంద్రాలను సిసిఐ ప్రారంభించింది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రాష్ట్రంలో 5.40 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. దాదాపు ఎనిమిది లక్షల క్వింటాళ్ల ఉత్పత్తి వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. సిసిఐ ద్వారా ఇప్పటి వరకు నాలుగు వేల మంది రైతుల నుంచి 90 వేల క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేశారు. వర్షాలకు దెబ్బతిన్న పత్తిని కొనుగోలు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని, సిసిఐ నిబంధనల సడలింపునకు కేంద్రంతో చర్చలు వేగవంతం చేశామని మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న యాప్ విధానం మార్చాలని, 12 నుంచి 18 శాతం వరకు తేమ శాతం ఉన్నా కొనుగోలు చేయాలని కోరామని మంత్రి ప్రకటించినా ఇప్పటి వరకు కేంద్రం నుంచి స్పందన లేదు.

# హక్కులను హరించే కార్మిక కోడ్‌లు

'కార్మికులకు తీపికబురు' అంటూ కేంద్ర ప్రభుత్వం ఈ నెల 22వ తేదీ నుంచి అమల్లోకి తెచ్చిన 4 కార్మిక కోడ్‌ల లోగుట్టు అంతా శ్రామిక వ్యతిరేకతనే నిండి ఉన్నది. కాలం చెల్లిన పాత చట్టాలు మారుతున్న పారిశ్రామిక విధానాలకు, కొత్తతరహా ఉద్యోగులకు వర్తించేలా లేవని చెప్తూ కేంద్రం వీటిని ప్రవేశపెట్టింది. అయితే, ఎన్నో పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న హక్కులు, ప్రయోజనాలను తొలగించి ఈ కోడ్‌లను పూర్తిగా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా రూపొందించడం జరిగింది. పారిశ్రామిక వర్గాలు సంతోషంగా స్వాగతిస్తుండగా కార్మిక సంఘాలు వ్యతిరేకించడంలోనే వీటి అసలు రంగు బయటపడుతున్నది. మన దేశంలో కార్మిక అంశం కేంద్ర, రాష్ట్ర ఉమ్మడి జాబితాకు చెందినది. స్థానిక అవసరాలు, శ్రామిక ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని రాష్ట్రాలు సొంత కార్మిక చట్టాలు రూపొందించుకుంటాయి. ప్రభుత్వం, కార్మికసంఘాలు, యాజమాన్యం కలిసి చర్చించి త్రైపాక్షిక ఒప్పందం ద్వారానే చట్టం ఆకారాన్ని పొందుతుంది.

దేశంలో కార్మికుల ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం 1942లో ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్‌ను ఏర్పాటుచేసింది. లేబర్ పార్లమెంట్ ఆఫ్ ఇండియాగా పిలువబడే ఐఎల్‌సీ ప్రమేయాన్ని కూడా ఈ విషయంలో కేంద్రం ఖాతరు చేయలేదు. జూలైలో ఏర్పాటుచేసిన ఐఎల్‌సీ సమావేశంలో ప్రధాన కార్మిక సంఘాలు ఈ కొత్త కోడ్‌లపై తమ వ్యతిరేకతను తెలియజేశాయి. అదేదీ పట్టించుకోకుండా, రాష్ట్రాలను కూడా సంప్రదించకుండా కేంద్రం వీటి అమలు తేదీ ప్రకటించింది. వెంటనే వీటిపై డ్రాఫ్ట్ పాలసీ సిద్ధం చేసుకొమ్మని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీచేసింది.

సెప్టెంబర్ 2020 నాటికే సిద్ధంగా ఉన్న ఈ కోడ్‌లను అదను చూసుకొని బీహార్ ఎన్నికల్లో విజయం ఊపులో బీజేపీ ప్రభుత్వం అమలుకు సిద్ధపడింది. వీటికి వేతనాల కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రతా కోడ్, వృత్తిపర భద్రతా-ఆరోగ్యం -పని ప్రదేశాల్లో పరిస్థితుల కోడ్ అని పేర్లు పెట్టారు. ప్రస్తుతం ఉన్న 29 కార్మిక చట్టాల స్థానంలో ఇవి పనిచేస్తాయి. 4 వేతన చట్టాలు, 9 సామాజిక భద్రతా చట్టాలు, 9 వృత్తిపర భద్రతా, ఆరోగ్యం, పని చోట వసతుల చట్టాలు, 3 పారిశ్రామిక సంబంధాల చట్టాలు కలిపి 4 కోడ్‌లుగా మార్చారు. అయితే, పాత చట్టాల స్థానంలో వచ్చిన కొత్త కోడ్‌లు ఏ విధంగా కార్మిక ప్రయోజనాలను కాలరాస్తాయో తెలుపుతూ కార్మిక సంఘాల నేతలు, విషయ నిపుణులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారు. వీటిని కార్మిక వ్యతిరేక, యాజమాన్యాల అనుకూల చట్టాలుగా వారు పేర్కొంటున్నారు.

ఉద్యోగులను విధుల్లోంచి తొలగించడానికి అనుకూలంగా, యాజమాన్యాలతో చర్చలకు, సమ్మెలకు ఇవి ఆటంకంగా ఉన్నాయి. యజమాని బానిస సంబంధాలను తిరిగి తెస్తున్నాయని, పారిశ్రామిక రక్షణను తొలగిస్తూ సంఘాల ఏర్పాటు,



సామూహిక ఆందోళనలను అడ్డుకుంటాయని, ఎంతో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలు నిరుపయోగమవుతాయని అంటున్నారు. వీటి అసలు ఉద్దేశం సంస్కరణ కాదు. ఉన్న హక్కులను, రక్షణను కార్పొరేట్ సంస్థలకు దాసోహం చేయడమే. ఏకపక్షంగా, అప్రజాస్వామ్యంగా ఉన్న ఈ క్రూరమైన చట్టాలను అమలుచేయవద్దని వారు కోరుతున్నారు. నవంబర్ 26న దేశవ్యాప్తంగా ఆందోళన చేపట్టాలని, పని ప్రాంతాల్లో నల్ల బ్యాడ్జీలు ధరించాలని కార్మిక సంఘాలు ఇప్పటికే నిర్ణయించాయి.

కేంద్రం తెచ్చిన ఈ కోడ్‌లు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే ఆచరణలోకి వచ్చాయి. ఉద్యోగ తొలగింపు సమయంలో చెల్లించే సొమ్ము విషయంలో 100 బదులు 300 ఉద్యోగులున్న పరిశ్రమలకు కూడా ఉపశమనం లభిస్తున్నది. కొన్ని రాష్ట్రాల్లో మహిళలను రాత్రి వేళ పనికి అనుమతించాలని కంపెనీలు ఒత్తిడి తెస్తున్నాయి. ఓవర్ టైమ్ లిమిట్‌ను 50 గంటల నుంచి 125 గంటలకు పెంచారు. విశాలమైన ఫెడరల్ వ్యవస్థలో ఇలాంటి ఏకరూప కార్మిక చట్టాలు ఉపయోగపడవు. స్థానిక అవసరాలు, కార్మికుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రాలు చట్టాలను ఏర్పాటుచేసుకుంటాయి. పాత్రికేయుల వేతన సంబంధ ప్రత్యేక చట్టం వేతన కోడ్‌లో లుప్తమైందని జర్నలిస్టులు ఆందోళన చెందుతున్నారు. ఇంకా ఎవరెవరి చట్టాలు ఈ సుడిగుండాల్లో ఎలా చిక్కుపడ్డాయో బయటపడాల్సి ఉన్నది. సెప్టెంబర్ 2020లో మోదీ ప్రభుత్వం తెచ్చిన 3 వ్యవసాయ చట్టాలను రైతులు తీవ్రంగా వ్యతిరేకించడం వల్ల 2021 నవంబర్‌లో వాటిని రద్దు చేస్తున్నట్టు ప్రకటిస్తూ మోదీ జాతికి క్షమాపణ చెప్పారు. ఇప్పుడు ఈ ఉత్పాతం కార్మికులపై పడింది. వారు ఏ స్థాయిలో తమ నిరసనను ప్రదర్శించి హక్కులు కాపాడుకుంటారో చూడాలి.

# డీప్‌ఫేక్‌ల కట్టడికి ఏకీకృత చట్టం



జనరేటివ్ ఏఐ సాధనాలు రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. వీడియో, ఆడియో, ఫొటోల డీప్‌ఫేక్‌లు తామర తంపరగా పుట్టుకు వస్తున్నాయి. అనేక అకృత్యాలకు టెక్నాలజీ అండగా నిలుస్తున్నది. ఈ సమస్యను నిలువరించేందుకు సాంప్రదాయిక కాపీరైట్, పరువునష్టం, వ్యక్తిత్వ-హక్కుల చట్టాలు సరిపోవడం లేదు. ఈ సమస్యను గుర్తించిన డెన్మార్క్ ప్రభుత్వం ఏఐ-ఆధారిత డీప్‌ఫేక్‌ల కట్టడికి ఓ ఏకీకృత చట్ట వ్యవస్థను రూపొందిస్తున్నది. ప్రతి పౌరుడికి తన ముఖం, శరీరం, స్వరంతో సహా వారి ఆకారంపై పూర్తి యాజమాన్యాన్ని కల్పిస్తూ కాపీరైట్ చట్టాన్ని సవరించబోతున్నది. ఒక వ్యక్తి శారీరక లక్షణాలను, అతని స్వర గుర్తింపును మేధో-ఆస్తి-శైలి హక్కులుగా పరిగణించడం, వాటికి రక్షణ కల్పించడం లక్ష్యంగా డెన్మార్క్ ప్రభుత్వం ఈ సవరణను చేపట్టింది. 'ఏఐ ద్వారా ఎవరైనా వ్యక్తి లేదా ఏదైనా కంపెనీ అనుమతి లేకుండా ఏ వ్యక్తి పోలికను ప్రతిబింబించకూడదు లేదా లబ్ధి కోసం వాడుకోరాదు' అని ఈ సవరణ స్పష్టం చేస్తున్నది. డిజిటల్ గుర్తింపును రక్షించి, ఏఐ రంగాన్ని నియంత్రించే విషయంలో డెన్మార్క్ చట్టం ఒక మూలమలుపుగా నిలుస్తుంది.

మన దేశంలో కొన్నాళ్ల క్రితం వెలుగుచూసిన రష్మిక మందన్న డీప్‌ఫేక్ వీడియోతో ఈ సమస్యపై అందరి దృష్టి మళ్లింది. దీంతో తమ రూపాన్ని గాని, స్వరాన్ని గాని తమకు తెలియకుండా ఎవరూ వినియోగించకుండా ఉండేందుకు సినీ ప్రముఖులు, తారలు, సంగీతకారులు కోర్టుల నుంచి రక్షణ పొందుతున్నారు. బాలీవుడ్ ప్రముఖుల వ్యక్తిత్వ హక్కులను అనధికారికంగా వాణిజ్య అవసరాలకు వాడుకోవడాన్ని నిరోధించేందుకు ఢిల్లీ హైకోర్టు ఇటీవల వరుస ఉత్తర్వులు జారీచేసింది. గత సెప్టెంబర్‌లో నటులు ఐశ్వర్యరాయ్ బచ్చన్, అభిషేక్ బచ్చన్‌లకు జస్టిస్ తేజస్ కరియా ఉపశమనం కల్పించారు. ఏఐ- జనరేటెడ్ కంటెంట్, వస్తువుల ద్వారా వారి చిత్రాలు, స్వరాలను దుర్వినియోగం చేయకూడదని నొక్కి చెప్పారు. నటులు అమితాబ్ బచ్చన్, అనిల్ కపూర్, జాకీ ష్రాఫ్ ఇప్పటికే అలాంటి రక్షణలను పొందారు. తాజా పిటిషన్ల పరంపర డిజిటల్ యుగంలో వ్యక్తిత్వ హక్కులకు న్యాయపరమైన గుర్తింపు కోసం పెరుగుతున్న ఒత్తిడిని సూచిస్తున్నది.

డీప్‌ఫేక్‌ల నుంచి రక్షణ అనే మాటవరకు వస్తే మన దేశంలో ఏకీకృత చట్టం అనేది లేదు. ఇందుకు సంబంధించిన నిబంధనలు ఒకే చట్టంలో క్రోడీకరించబడి లేవు. గోప్యత, పరువునష్టం, ప్రచార హక్కుల వంటి చట్టాల ఆధారంగా కోర్టులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయి. వ్యక్తుల స్వరూపం, స్వరం లేదా శరీరం డిజిటల్ అనుకరణలను అనుమతి లేకుండా ఉపయోగిస్తే కఠినమైన చర్యలు తీసుకునే వ్యవస్థ అమల్లో ఉంటే వెబ్ కంపెనీలు ఒళ్లు దగ్గర పెట్టుకుంటాయి. డీప్‌ఫేక్‌కు గురైన వ్యక్తికి పరిహారం కల్పించే ఏర్పాటు కూడా ఉండాలి. అప్పుడే ఈ బెడదను అరికట్టవచ్చు. వ్యక్తిత్వ హక్కుల రక్షణకు విడివిడి చట్టాలను ఉపయోగించాల్సిన అగత్యం లేకుండా ఉండాలంటే డెన్మార్క్ తరహాలో ఒక సమగ్ర చట్టం రూపొందించడం ఎంతైనా అవసరం.

# థర్డ్ వరల్డ్ దేశాల నుంచి వలసల నిషేధం

### అధ్యక్షుడు ట్రంప్ మరో కీలక ప్రకటన

అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం సమీపంలో కాల్పుల ఘటన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పేద దేశాల నుంచి అగ్రరాజ్యానికి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తామని ప్రకటించారు. దీనిపై ఇప్పటికే అమెరికా యంత్రాంగం చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. మరోవైపు, వలసదారులకు అన్నిరకాల ప్రభుత్వ సబ్సిడీలు, ఫెడరల్ బెనిఫిట్స్‌ను కూడా నిలివేస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అమెరికా సాంకేతికంగా ముందుకెళ్తున్నప్పటికీ.. మన ఇమిగ్రేషన్ విధానం ఆ ప్రయోజనాలను, చాలామంది జీవన పరిస్థితులను దెబ్బతీస్తోంది. అందుకే.. అమెరికా వ్యవస్థ పూర్తిగా కోలుకునేందుకు వీలుగా.. థర్డ్ వరల్డ్ దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. జో బైడెన్ ఆటోపెన్‌తో సంతకం చేసిన లక్షల మంది అక్రమ అడ్మిషన్లను రద్దు చేయనున్నట్లు తెలిపారు. అమెరికాకు ఆస్తి కాని లేదా మన దేశాన్ని ప్రేమించని వ్యక్తులను ఇక్కడి నుంచి పంపించేస్తాం. అమెరికాయేతర పౌరులందరికీ ఫెడరల్ ప్రయోజనాలు, సబ్సిడీలను నిలిపివేస్తాం




అని అన్నారు. దేశ ప్రశాంతతకు భంగం కలిగించే, మన భద్రతకు ముప్పుగా మారే వారిని బహిష్కరిస్తాం. తిరోగమన వలస విధానంతోనే ఈ లక్ష్యాలను సాధించగలం అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. శ్వేత సౌధానికి రెండు బ్లాకుల దూరంలో బుధవారం మధ్యాహ్నం అమెరికా కాలమానం ప్రకారం కాల్పులు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో నేషనల్ గార్డ్‌కు చెందిన ఓ సభ్యురాలు ప్రాణాలు కోల్పోగా.. మరొకరు గాయపడ్డారు. నిందితుడిని అఫ్గాన్‌కు చెందిన రెహ్మనుల్లా లకన్‌వాల్‌గా గుర్తించారు. సీఐఏ మద్దతు ఉన్న అఫ్గాన్ ప్రత్యేక సైనిక విభాగంలో అతడు కొన్నాళ్లు పనిచేసి అమెరికాకు వలస వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ వలసలపై తాజా నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు.. అఫ్గాన్‌తో సహా మరో 18 దేశాలకు చెందిన గ్రీన్ కార్డ్ హోల్డర్స్‌ను అధికారులు సమీక్షించనున్నారు. పేద, అభివృద్ధి అంతగా లేని దేశాలను థర్డ్ వరల్డ్ కంట్రీస్‌గా పిలిచేవారు. దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలోని అనేక దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. ప్రస్తుతం వీటిని తక్కువ ఆదాయం కలిగిన దేశాలుగా పేర్కొంటున్నారు. దక్షిణ సూడాన్, సోమాలియా, నైగర్, బుర్కినా ఫాసో, బురుండి, అగానిస్థాన్, మడగాస్కర్, ఇథియోపియా, లైబీరియా, పాకిస్థాన్, సిరియా, ఉగాండా వంటి దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. దీంతో ఇప్పటికే అక్కడ నివాసం ఉంటున్న వారిని వెనక్కి పంపడం ఖాయమని తెలుస్తోంది.

# ప్రపంచాన్ని అప్పు ట్రాప్‌లో పడేస్తున్న చైనా

ప్రపంచానికి పెద్దన్న అమెరికా మొదలు సంపన్న యూరోపియనే దేశాలు మాత్రమే కాదు.. ప్రపంచంలోని 80 దేశాలు డ్రాగన్ రుణవలయంలోకి చిక్కుకున్న విషయం వెలుగు చూసింది. ప్రపంచంలోని దాదాపు 80 శాతం దేశాల్లోని కంపెనీలకు చైనా బ్యాంకులు భారీస్థాయిలో అప్పులు ఇవ్వటం.. వాటిని అడ్డు పెట్టుకొని ఆ కంపెనీలను.. ఆయా దేశాల్ని చైనా ప్రభావితం చేస్తున్న వైనం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అమెరికాలోని విలియం అండ్ మేరీ కాలేజీకి చెందిన రీసెర్చ్ విభాగం ఎయిడ్ డేటా పేరుతో తాజాగా విడుదల చేసిన నివేదిక షాకింగ్ అంశాల్ని వెల్లడించింది.

సుమారు మూడేళ్లుగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ ఆర్థిక సంస్థలు.. ఇతర మార్గాల ద్వారా సేకరించిన సమాచారంతో ఈ రిపోర్టును తయారు చేశారు. 2000 నుంచి 2023 వరకు అంటే 23 ఏళ్లలో చైనా ప్రపంచంలోని దేశాలకు ఏ మేరకు రుణాన్ని ఇచ్చింది.. అందులోని అంశాల్ని ఈ రిపోర్టులో పేర్కొన్నారు. చైనా నుంచి భారీ స్థాయిలో అప్పులు తీసుకున్న టాప్ దేశాల జాబితా తెలిస్తే ఆశ్చర్యంతో నోట మాట రాదంతే. ప్రపంచానికి పెద్దన్నలా వ్యవహరించే అమెరికా.. చైనా నుంచి అప్పు తీసుకున్న దేశాల్లో మొదటిస్థానంలో ఉండటం గమనార్హం. ఆ తర్వాతి దేశాల్లో రష్యా.. ఆస్ట్రేలియా.. వెనెజువెలా.. పాకిస్థాన్ దేశాలు ఉన్నాయి.

చైనా మొదట్లో పేద.. డెవలప్ అవుతున్న దేశాలకు భారీగా రుణాల్ని ఇచ్చేది. ఆయా దేశాలు.. అక్కడి వనరులపై పెత్తనం చెలాయించేది. 2000 నుంచి మాత్రం తన వ్యూహాన్ని మార్చుకుంది. దాని ఫోకస్ మొత్తం సంపన్న దేశాలు.. స్పీడ్ గా డెవలప్ అవుతున్న దేశాలకు రుణాల్ని పెంచుకుంటూ వచ్చింది. మొదట్లో పేద.. మధ్య ఆదాయ దేశాలకు 90 శాతం రుణాలు



ఇవ్వగా.. ఇప్పుడు 75 శాతానికి పైగా ఆ దేశం ఇచ్చే రుణాలన్నీ సంపన్న దేశాలకు.. పెద్ద దేశాలకే ఇవ్వటం గమనార్హం.

ఇలా అప్పులు ఇచ్చి.. ఆయా దేశాల్లోని సంస్థలు.. వాటి ద్వారా ఆ దేశాలను తమకు అనుకూలంగా వ్యవహరించేలా చేయటం.. తమపై ఎలాంటి చర్యలు చేపట్టలేని విధంగా చైనా ప్లాన్ చేసింది. అగ్రరాజ్యం అమెరికా సంగతే తీసుకుంటే అమెరికాలోని 2500 సంస్థలు.. ప్రాజెక్టులకు చైనా రూ.18.1 లక్షల కోట్ల రుణాల్ని ఇచ్చింది. 27 యూరోపియన్ దేశాల కూటమికి చెందిన 1800 కంపెనీలు.. ప్రాజెక్టులకు రూ.14.4 లక్షల కోట్లు అప్పులు ఇవ్వగా.. ఈ రుణాల్లో 95 శాతానికి పైగా చైనా ప్రభుత్వ బ్యాంకులు.. ఆర్థిక సంస్థలు ఇచ్చినవే కావటం గమనార్హం.

చైనా ప్రభుత్వ బ్యాంకులు.. ఆర్థిక సంస్థలు ఇస్తున్న రుణాల్ని గమనిస్తే.. ఆయా దేశాల్లోని మౌలిక వసతులు.. సెమీ కండక్టర్ తయారీ టెక్ కంపెనీలు.. అరుదైన ఖనిజాలకు సంబంధించిన కంపెనీలు.. ప్రాజెక్టులకే అందటం గమనార్హం. ఇందుకోసం షెల్ కంపెనీలు. అంతర్జాతీయ బ్యాంక్ సిండికేట్లను చైనా వాడుతున్న విషయాన్ని రిపోర్టు వెల్లడించింది.ఆయా కంపెనీల్లో వాటాలు పెంచుకోవటం.. లేదంటే వాటిని సొంతం చేసుకోవటం ద్వారా సంపన్న దేశాల్లోని కీలక రంగాలపై చైనా పట్టు సాధిస్తున్న వైనాన్ని కళ్లకు కట్టినట్లుగా తెలిపింది.

ప్రపంచంలో గుర్తింపు ఉన్న 217 దేశాలకు 179 దేశాలకు చైనా ప్రభుత్వ ఆర్థిక స ంస్థలు 196 లక్షల కోట్ల రూపాయిల రుణాల్ని ఇవ్వటం గమనార్హం. మరో ఆసక్తికరమైన అంశం ఏమంటే.. అప్పులు ఇవ్వటమే కాదు భారీగా తిరిగి వసూలు చేస్తున్న దేశం కూడా చైనానే కావటం గమనార్హం. చైనా నుంచి భారత కంపెనీలకు అందిన రూ.1.6లక్షల కోట్ల రుణాల్లో చాలా వరకు విద్యుత్.. ఆర్థిక రంగాల్లోని కంపెనీలకే అందినట్లుగా రిపోర్టు వెల్లడించింది.

# కోహ్లీ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ మాయం..

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ గురువారం (జనవరి 29న) రాత్రి అకస్మాత్తుగా మాయమైంది. అయితే తాను సోషల్ మీడియా నుంచి వెళ్లిపోతున్నాను లేదా కొంతకాలం దూరంగా ఉంటున్నాను




అని ఎలాంటి పోస్ట్ చేయలేదు. దాంతో విరాట్ కోహ్లీ అభిమానులు ఇన్‌స్ట్రాగ్రామ్ అకౌంట్ మిస్ కావడంపై ఆశ్చర్యపోయారు. క్రికెటర్ కోహ్లీనే తన అకౌంట్ డిలీట్ చేశాడా లేదా ఏదైనా కారణాలతో జరిగిందా అని ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలోవర్ల పరంగా చూస్తే క్రికెటర్లలో విరాట్ కోహ్లీనే నెంబర్ వన్. ప్రపంచంలో అత్యధిక ఫాలోవర్లు ఉన్న ఆటగాళ్లలో కోహ్లీ ఒకడు. ఇన్‌స్టాగ్రామ్‌లో కోహ్లీకి 274 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. తాజాగా కోహ్లీ అభిమానులు అతని ఇన్‌స్టా అకౌంట్ సెర్చ్ చేయగా ఏమీ కనిపించడం లేదు. అసలేం జరిగింది అని కింగ్ కోహ్లీ ఫ్యాన్స్ ఆలోచిస్తున్నారు. విరాట్ కోహ్లీ ప్రస్తుతం తన కుటుంబంతో కలిసి లండన్‌లో నివాసం ఉంటున్నాడు. కోహ్లీ, అనుష్క శర్మ దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. అతను టెస్ట్, టీ20 ఫార్మాట్ల నుండి రిటైర్ అయ్యాడు. కోహ్లీ కేవలం వన్డేల్లో మాత్రమే టీమిండియా తరఫున ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్ కోసం కోహ్లీ భారతదేశానికి వచ్చాడు, ఆ సిరీస్ ముగిసిన వెంటనే లండన్ తిరిగి వెళ్ళాడు. విరాట్ కోహ్లీ ఒక్క ఇన్‌స్టాగ్రామ్ పోస్టుకు కోట్లలో సంపాదిస్తారని తెలిసిందే. దాంతో కోహ్లీ సోషల్ మీడియా నుంచి బ్రేక్ తీసుకున్నాడా అని అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. అందుకు సంబంధించి ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ స్క్రీన్‌షాట్‌లను షేర్ చేస్తున్నారు. విరాట్ కోహ్లీ సోదరుడు వికాస్ కోహ్లీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా కూడా కనిపించడం లేదని పేర్కొంటున్నారు. ఇప్పుడు, ఇద్దరి ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లు ఏదైనా టెక్నికల్ ప్రాబ్లం కారణంగా కనిపంచడం లేదా, లేక వాళ్లే డీయాక్టివేట్ చేసుకున్నారా అనే ప్రశ్న తలెత్తుతుంది. త్వరలోనే దీనిపై కోహ్లీ స్పందించి పోస్ట్ చేసే అవకాశం ఉంది.





# ఇండియా- పాకిస్థాన్ మ్యాచ్‌కి సెక్యూరిటీ పెంచిన శ్రీలంక..

ప్రస్తుతం న్యూజిలాండ్‌తో ఇండియా, ఆస్ట్రేలియాతో పాకిస్థాన్ టీ20 సిరీస్‌లు ఆడుతున్నాయి. కానీ వరల్డ్ క్రికెట్ ఫ్యాన్స్ మాత్రం టీ20 ప్రపంచ కప్ 2026 కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా శ్రీలంకలో ఫిబ్రవరి 15న జరగనున్న ఇండియా జం పాకిస్థాన్ మ్యాచ్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అయితే ఆసియా కప్ సమయంలో ఇక పాకిస్థాన్, ఇండియాకి పోటీయే కాదని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. చాలా మంది అభిప్రాయం కూడా ఇదే. అయితే రాజకీయ ఉద్రిక్తతలు, ఇటీవల పాకిస్థాన్ నుంచి వస్తున్న ప్రకటనల కారణంగా మ్యాచ్ చర్చనీయాంశంగా మారింది. ఇన్ని వివాదాల మధ్య ఈ సారి మ్యాచ్ ఎలా జరుగుతుందనే క్యూరియాసిటీ ఫ్యాన్స్‌లో పెరుగుతోంది. ఇండియా- పాకిస్థాన్ మ్యాచ్ సెన్సిటివిటీని దృష్టిలో ఉంచుకుని, శ్రీలంక అధికారులు సెక్యూరిటీ అరేంజ్‌మెంట్స్ టైట్ చేశారు. టోర్నమెంట్ సజావుగా జరిగేలా చూసుకోవడానికి శ్రీలంక 'హైయెస్ట్ ప్రయారిటీ' ఇచ్చిందని లంక క్రీడాశాఖ మంత్రి సునీల్ కుమార గమాగే 'కి తెలిపారు. ఇండియా-పాకిస్థాన్ మ్యాచ్‌లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నామని చెప్పారు. రెండు టీమ్‌లని ప్రొటెక్ట్ చేయడానికి ఎలైట్ కమాండో యూనిట్లను మోహరించనున్నారు. టీమ్స్ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకున్న క్షణం నుంచి వారు దేశం విడిచి వెళ్లే వరకు, ఆర్మ్‌డ్ ప్రొటెక్షన్‌లో ఉంటారని అధికారులు తెలిపారు. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తమ ప్రపంచ కప్ మ్యాచ్‌ల కోసం ఇండియాకి వెళ్లడానికి నిరాకరించింది. తాము ఆడే మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని కోరగా.. చివరి నిమిషయంలో షెడ్యూల్, వెన్యూలు మార్చడం కుదరదని ఐసీసీ స్పష్టం చేసింది. వరల్డ్ కప్ కో-హోస్ట్‌గా ఉన్న శ్రీలంక కూడా గ్రూప్ మారడానికి అంగీకరించలేదు. దీంతో బంగ్లాదేశ్ టోర్నమెంట్ నుంచి పూర్తిగా వైదొలగక తప్పలేదు. ఇప్పుడు బంగ్లా స్థానంలో స్కాట్‌లాండ్ ప్రపంచ కప్ ఆడుతుంది. పాకిస్థాన్ బంగ్లాదేశ్‌కు బహిరంగంగా మద్దతు ఇచ్చింది. సిచ్యువేషన్‌ని సక్రమంగా హ్యాండిల్ చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్ కోరిన మార్పులు సరైనవేనని, వాటికి అంగీకరించాల్సిందని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. టెలికాం ఆసియా స్పోర్ట్ నివేదిక ప్రకారం, బంగ్లాదేశ్‌కు సపోర్ట్‌గా పాకిస్థాన్ భారత్‌తో జరిగే మ్యాచ్‌ను బైకాట్ చేయాలని ప్లాన్ చేస్తోంది. పాకిస్థాన్ ఆడాల్సిన ఇతర రెండు గ్రూప్ మ్యాచ్‌లను గెలిస్తే, భారత్‌తో జరిగే మ్యాచ్‌ను బహిష్కరించే అవకాశాలు ఉంటాయని పీసీబీ అధికారి ఒకరు చెప్పినట్లు రిపోర్ట్ పేర్కొంది. బంగ్లాదేశ్ సమస్యను పరిష్కరించిన తీరును తప్పుబడుతూ ఐసిసి కి అఫీషియల్ లెటర్ రాయాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ ఆలోచిస్తోంది. అయితే ఇప్పటివరకు ఎటువంటి అధికారిక నిర్ణయం ప్రకటించలేదు. మొత్తానికి రాజకీయ ఉద్రిక్తతలు టీ20 వరల్డ్ కప్‌పై మరింత ఆసక్తిని పెంచాయి. దీంతో టోర్నీకి ఎప్పుడూ జరగనంత ప్రచారం జరుగుతోంది. చివరి వరకు ఆడే టీమ్స్ కన్‌ఫర్మ్ కాకపోవడంతో షెడ్యూల్ ప్రకారం మ్యాచ్‌లు జరుగుతాయా? లేదా? అనే సందిగ్ధం నెలకొంది.

## వేగంగా కోలుకుంటున్న వాషింగ్టన్ సుందర్

న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్ సందర్భంగా సైడ్ స్ట్రెయిన్ గాయానికి గురైన వాషింగ్టన్ సుందర్, ప్రస్తుతం కోలుకునే ప్రక్రియలో ఉన్నాడు. తాజా నివేదికల ప్రకారం, ఆయన ఇప్పటికే బ్యాటింగ్ ప్రారంచినట్లు తెలుస్తోంది. మరో రెండు మూడు రోజుల్లో బౌలింగ్ కూడా మొదలుపెట్టనున్నాడు. స్వల్పంగా ఎముక చిట్లినట్లు మొదట గుర్తించినప్పటికీ, అది పెద్ద సమస్య కాదని, షెడ్యూల్ ప్రకారమే నయమవుతుందని వైద్య నిపుణులు ధృవీకరించారు. ఫిబ్రవరి 7న అమెరికాతో జరగనున్న తొలి మ్యాచ్‌కు సుందర్ అందుబాటులో ఉండటం అనుమానమే అయినప్పటికీ, మేనేజ్మెంట్ ఆయనను జట్టుతోనే ఉంచాలని నిర్ణయించింది. జట్టులో ఉన్న ఏకైక స్పెషలిస్ట్ ఆఫ్-స్పిన్నర్ కావడంతో, టోర్నీ సెకండాఫ్ (సూపర్ 8) లో ఆయన పాత్ర అత్యంత కీలకం కానుంది. ముఖ్యంగా ప్రత్యర్థి జట్టులో ఎడమచేతి వాటం బ్యాటర్లు ఉన్నప్పుడు పవర్ ప్లేలో సుందర్ బౌలింగ్ టీమ్ ఇండియాకు ప్రధాన అస్త్రం.మరోవైపు యువ బ్యాటర్ తిలక్ వర్మ కూడా పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు తెలుస్తోంది. న్యూజిలాండ్ టీ20 సిరీస్ ముగిసిన తర్వాత ముంబైలో జట్టుతో కలిసే అవకాశం ఉంది. ప్రపంచకప్ కంటే ముందు జరిగే రెండు వార్మప్ మ్యాచ్‌లకు ఆయన అందుబాటులోకి వచ్చే ఛాన్స్ ఉంది. వైద్య సిబ్బంది క్లియరెన్స్ ఇచ్చిన వెంటనే తిలక్ వర్మ వరల్డ్ కప్ సన్నాహాల్లో పాల్గొంటాడు. రుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ మధ్య ఓవర్లలో రాణిస్తున్నా, పవర్ ప్లేలో పరుగులు కట్టడి చేస్తూ వికెట్లు తీయగల సామర్థ్యం వాషింగ్టన్ సుందర్ సొంతం.




# సూర్యకు అరుదైన ఫీట్ సాధ్యమేనా?

క్రికెట్ ప్రపంచంలో టీ20 ఫార్మాట్ అంటేనే ఒక రేంజ్ క్రేజ్ ఉంటుంది. అందులోనూ వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నీలో టీమ్ ఇండియాను నడిపించడం అంటే అది ఒక అరుదైన గౌరవం. ఇప్పటివరకు మన జట్టును ముగ్గురు దిగ్గజ కెప్టెన్లు మాత్రమే ఈ టోర్నీలో లీడ్ చేశారు. ఇప్పుడు ఆ జాబితాలోకి మన మిస్టర్ 360 ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ అడుగుపెట్టబోతున్నారు. ఫిబ్రవరి 7న ముంబై వేదికగా అమెరికాతో జరిగే మ్యాచ్‌తో ఈ కొత్త ప్రయాణం మొదలవ్వబోతోంది. టీ20 వరల్డ్ కప్ చరిత్రలో భారత్ తరపున కెప్టెన్సీ చేయడం అంటే అది మామూలు విషయం కాదు. ఇప్పటివరకు 'తలా' ధోనీ, 'కింగ్' కోహ్లీ, 'హిట్ మ్యాన్' రోహిత్ శర్మ మాత్రమే ఈ ఘనత సాధించారు. ఇప్పుడు ఈ ముగ్గురి సరసన సూర్యకుమార్ యాదవ్ పేరు చేరబోతోంది. ఫిబ్రవరి 7న అమెరికాతో జరిగే పోరులో టాస్ వేయగానే.. భారత్‌ను వరల్డ్ కప్‌లో నడిపించిన నాలుగో కెప్టెన్‌గా సూర్య చరిత్ర సృష్టిస్తారు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న జట్టుకు నాయకత్వం వహించడం సూర్యకు ఒక పెద్ద సవాలే అని చెప్పవచ్చు.టీ20 వరల్డ్ కప్ లో భారత్ ప్రయాణాన్ని చూస్తే, ఎంఎస్ ధోనీ ఏకంగా ఐదు ఎడిషన్లలో (2007, 2009, 2012, 2014, 2016) జట్టును నడిపించారు. ఆయన సారథ్యంలోనే 2007లో భారత్ మొదటిసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఆ తర్వాత విరాట్ కోహ్లీ 2021లో కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్నా, దురదృష్టవశాత్తు భారత్ సెమీస్ చేరలేకపోయింది. ఇక రోహిత్ శర్మ 2022లో సెమీస్ వరకు తీసుకెళ్లి, 2024లో అద్భుతమైన విక్టరీతో భారత్‌కు రెండోసారి కప్పు అందించారు. ఇప్పుడు ఈ లెజెండరీ కెప్టెన్ల వారసత్వాన్ని సూర్య ముందుకు తీసుకువెళ్లాల్సి ఉంది.ప్రస్తుతం సూర్యకుమార్ యాదవ్ ముందు ఒక అరుదైన అవకాశం ఉంది. ఒకవేళ భారత్ ఈసారి కప్పు గెలిస్తే.. ధోనీ, రోహిత్ తర్వాత టైటిల్ గెలిచిన మూడో భారత కెప్టెన్‌గా సూర్య నిలుస్తారు. విరాట్ కోహ్లీకి సాధ్యం కాని ఈ ఘనతను సూర్య సాధిస్తాడా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. హోమ్ గ్రౌండ్ అడ్వాంటేజ్ ఉండటం, అలాగే 2024 విక్టరీ తర్వాత టీమ్ ఫుల్ ఫామ్‌లో





ఉండటం సూర్యకు కలిసొచ్చే అంశాలు. బ్యాటర్‌గా ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సూర్య, ఇప్పుడు లీడర్‌గా తన సత్తా ఏంటో చూపించాలనుకుంటున్నారు. 2026 వరల్డ్ కప్ గనుక భారత్ గెలిస్తే, క్రికెట్ చరిత్రలో ఎన్నో 'ఫస్ట్ టైమ్' రికార్డులు మన పేరిట నమోదవుతాయి. మూడు టీ20 వరల్డ్ కప్?లు గెలిచిన మొదటి జట్టుగా భారత్ రికార్డు సృష్టిస్తుంది. అంతేకాదు, వరుసగా రెండు ఎడిషన్లు గెలిచిన తొలి టీమ్ గా కూడా నిలుస్తుంది. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఇప్పటివరకు ఏ ఆతిథ్య దేశం కూడా టీ20 వరల్డ్ కప్ గెలవలేదు. ఈసారి సూర్య సేన గెలిస్తే, హోమ్ గ్రౌండ్‌లో కప్పు గెలిచిన మొదటి దేశంగా భారత్ రికార్డ్ క్రియేట్ చేస్తుంది. 2024 వరల్డ్ కప్ ఫైనల్ అనగానే మనందరికీ సూర్యకుమార్ యాదవ్ పట్టిన ఆ అద్భుతమైన క్యాచ్ గుర్తుకొస్తుంది. సౌత్ ఆఫ్రికా చేతుల్లోకి వెళ్లిన మ్యాచ్‌ను ఆ ఒక్క క్యాచ్‌తో సూర్య భారత్ వైపు తిప్పేశారు. అప్పుడు ప్లేయర్‌గా కప్పు గెలవడంలో కీలక పాత్ర పోషించిన సూర్య, ఇప్పుడు నాయకుడిగా ఆ కప్పును కాపాడుకోవాలని చూస్తున్నారు.

తన బ్యాటింగ్ స్కిల్స్‌తో పాటు కెప్టెన్సీ వ్యూహాలతో టీమ్ ఇండియాను వరుసగా రెండోసారి విశ్వవిజేతగా నిలబెట్టాలని సూర్య పట్టుదలతో ఉన్నారు. మార్చి 8న జరిగే ఫైనల్‌లో సూర్య ఆ ట్రోఫీని ఎత్తుతాడా అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక సీనియర్లు లేని లోటును సూర్య తన నాయకత్వంతో భర్తీ చేస్తూ భారత్‌కు మూడోసారి ప్రపంచకప్ అందిస్తాడో లేదో చూడాలి.

## రోహిత్ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టిన పాల్ స్టిర్లింగ్

టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, టీ20 ఫార్మాట్‌లో చాలా రికార్డులే క్రియేట్ చేశాడు. వీటిలో కొన్ని ఇప్పటికీ చెక్కు చెదరలేదు. అయితే హిట్‌మ్యాన్ ఇంటర్నేషనల్ టీ20ల నుంచి రిటైర్ అయిన దాదాపు రెండు సంవత్సరాల తర్వాత.. ఓ రికార్డు బద్ధలైంది. షార్ట్ ఫార్మాట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా రోహిత్ గతంలో హిస్టరీ క్రియేట్ చేయగా, ఇప్పుడు ఆ రికార్డును ఐర్లాండ్ కెప్టెన్, ఓపెనర్ పాల్ స్టిర్లింగ్ బ్రేక్ చేశాడు. 2007లో అరంగేట్రం చేసిన రోహిత్, 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచాక రిటైర్మెంట్ అనౌన్స్ చేశాడు. కెరీర్‌లో మొత్తం 159 ఇంటర్నేషనల్ టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ మైల్‌స్టోన్ చేరుకోవడానికి రోహిత్‌కి 17 సంవత్సరాలు పట్టింది. అయితే నిన్న ఈ రికార్డును పాల్ స్టిర్లింగ్ బ్రేక్ చేసి.. కెరీర్‌లో 160వ ఇంటర్నేషనల్ టీ20 ఆడాడు. 2026 జనవరి 29న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో యూఏఈ వర్సెస్ ఐర్లాండ్ మ్యాచ్.. పాల్ స్టిర్లింగ్ ట20 కెరీర్‌లో 160వది. ఆసక్తికరంగా స్టిర్లింగ్ కూడా తన ట20 కెరీర్‌లో 17వ సంవత్సరంలో ఉన్నాడు. రోహిత్ లాగానే, ఐర్లాండ్ టీమ్‌లో అతను ఇన్నింగ్స్ స్టార్ట్ చేస్తాడు. ప్రస్తుత సిరీస్‌లో యూఏఈతో మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఆ తర్వాత శ్రీలంకలో 2026 ట20 ప్రపంచ కప్ స్టార్ట్ అవుతుంది. అంటే ఐర్లాండ్ వరుసగా టీ20 క్రికెట్ ఆడుతుంది. దీంతో స్టిర్లింగ్ రాబోయే నెలల్లో రోహిత్‌పై తన ఆధిక్యం పెంచుకునే అవకాశాలు స్టిర్లింగ్ ఇప్పుడు టాప్ ప్లేస్‌లో ఉన్నప్పటికీ, ఈ రికార్డు ఎక్కువ కాలం నిలవకపోవచ్చు. ఎందుకంటే ఇప్పుడు ట20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు గతంలో కంటే చాలా ఎక్కువగా జరుగుతున్నాయి. మిగతా రెండు ఫార్మాట్ల కంటే టీ20లు చూడటానికే ఫ్యాన్స్ ఆసక్తి చూపుతున్నారు. దీంతో ఈ జనరేషన్ ప్లేయర్స్‌కి ఎక్కువ మ్యాచ్‌లు ఆడే అవకాశం దక్కుతుంది. పాకిస్తాన్‌కు చెందిన 31 ఏళ్ల బాబర్ ఆజం ఇప్పటికే 137 టీ20లు ఆడాడు. ఇండియన్ స్టార్ ఆల్‌రౌండర్ 32 ఏళ్ల హార్దిక్ పాండ్యా 128 మ్యాచ్‌లతో పోటీలో ఉన్నాడు. రాబోయే నెలల్లో వీరు ఈజీగా 150 మార్కును దాటే ఛాన్సులు ఉన్నాయి. సూర్యకుమార్ యాదవ్ (వంటి ప్లేయర్స్ రికార్డ్స్‌ని చూస్తే టీ20లకు పాపులారిటీ ఏ రేంజ్‌లో ఉందో అర్థమవుతుంది. కేవలం ఐదు సంవత్సరాల్లోనే సూర్య 103 మ్యాచ్‌లు ఆడాడు. యావరేజ్‌గా సంవత్సరానికి 20 కంటే ఎక్కువ గేమ్‌లలో పాల్గొన్నాడు. ఇదే స్పీడ్ కంటిన్యూ అయితే, ఈ దశాబ్దం చివరి నాటికి ఒక ప్లేయర్ 200 మ్యాచ్‌లకు చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాదు.ఉన్నాయి. అరుదైన రికార్డు అందుకున్న మ్యాచ్‌లో స్టిర్లింగ్ 8(3)కే అవుట్ అయ్యాడు. అయితే ఐర్లాండ్ 178 పరుగులు చేయగలిగింది. యూఏఈ ఛేజింగ్‌లో 121కే ఆలౌట్ అయింది. రెండో టీ20 మ్యాచ్ జనవరి 31న జరుగుతుంది.





# ప్రతి ఇంట్లో కనిపించే కథ..
# ఓం శాంతి శాంతి శాంతిః

ఓం శాంతి శాంతి శాంతిః' మలయాళంలో విజయవంతమైన 'జయ జయ జయ జయహే'కి రీమేక్ ఇది.

బాగా చదువుకోవాలని, మంచి ఉద్యోగం చేయాలనీ భవిష్యత్తు గురించి చిన్నప్పట్నుంచీ ఎన్నో కలలు కన్న ఓ సగటు యువతి ప్రశాంతి అలియాస్ శాంతి (ఈషా రెబ్బా). కళాశాలలో జరిగిన ఓ సంఘటనతో చదువును అర్ధాంతరంగా ఆపేసి పెళ్లికి తలూపాల్సి వస్తుంది. కట్టుకున్న అమ్మాయిని తాను చదివిస్తానని మాట ఇచ్చి మరీ శాంతిని పెళ్లి చేసుకుంటాడు చేపల వ్యాపారి ఓంకార్ నాయుడు (తరుణ్ భాస్కర్). పెళ్లి తర్వాతైనా చదువుకోవచ్చనే సంతోషంతో నాయుడుతో కలిసి ఏడడుగులు వేస్తుంది. కానీ, ఆమె ఊహించింది ఒకటి, పెళ్లి తర్వాత జరిగింది మరొకటి. భర్త అనే అహంకారంతో తన కోపాన్నంతా భార్య శాంతిపై ప్రదర్శిస్తుంటాడు ఓంకార్. ఆయనకు కోపం వచ్చిందంటే భార్య చెంప పగిలిపోవల్సిందే. ఇదే విషయాన్ని కన్నవాళ్లతో చెబితే సర్దుకుపోవాలంటూ చెబుతారు. రోజు రోజుకీ భర్త పెట్టే హింస శ్రుతిమించడంతో ఒక రోజు శాంతి ఎదురు తిరుగుతుంది. తానూ చేయి చేసుకోగలననీ భర్తకు బాగా తెలిసేలా చేస్తుంది. దాంతో కంగుతిన్న ఓంకార్ ఏం చేశాడు? ఆ తర్వాత భార్యాభర్తల మధ్య యుద్ధం ఎలా సాగింది? ఇద్దరూ విడిపోయారా? లేదా? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవాల్సిందే. భాష, ప్రాంతంతో సంబంధం లేకుండా ప్రతి ఇంటినీ ఆలోచింపజేసే బలమైన కథ ఇది. ప్రతి అమ్మాయి, ప్రతి మహిళ తనని తాను చూసుకునే శాంతి పాత్ర ఇందులో ఉంది. ఓంకార్ నాయుడులా అహంకారం, ఆవేశంతో భార్యలపై చేయి చేసుకున్న మగాళ్లు ఈ సినిమా చూస్తున్నప్పుడు చాలామందే గుర్తుకొస్తారు. గోదావరి నేపథ్యాన్ని జోడించడమే ఈ సినిమాని ప్రత్యేకంగా నిలబెట్టింది. తెలుగుదనం ఉట్టిపడే పాత్రలు, గోదావరి యాస ఈ సినిమాని సొంతం చేసుకునేలా చేస్తాయి. అచ్చమైన గోదావరి ప్రాంతం నేపథ్యాన్ని ఆవిష్కరించే ప్రథమార్ధం ఈ సినిమాకి బలం. కట్టుబాట్ల పేరుతో అమ్మాయిల స్వేచ్ఛని, వాళ్ల హక్కుల్ని హరించి వేస్తున్నామని చెప్పకనే చెబుతాయి ఆ సన్నివేశాలు. ఓంకార్ నాయుడు పాత్ర పరిచయం తర్వాత సన్నివేశాలు సరదా సరదాగా మారిపోతాయి. బ్రహ్మాజీ నేపథ్యంలోని సన్నివేశాలు మరింత సందడిగా సాగుతాయి. శాంతి పాత్ర మెట్టినింట్లోకి అడుగుపెట్టాక అక్కడ ఆమెకి ఎదురయ్యే పరిణామాలు చాలా ఇళ్లల్లో చోటు చేసుకునే గృహ హింసకు అద్దం పట్టేలా ఉంటాయి. శాంతి ఎదురు తిరగడంతోనే కథ మలుపు తిరుగుతుంది.


అక్కడ మొదలైన భార్యాభర్తల మధ్య యుద్ధం ఎక్కడ ముగిసిందన్నదే మిగతా సినిమా. ద్వితీయార్ధం తర్వాత ఆ ఇద్దరి మధ్య సాగే కొన్ని సన్నివేశాలు పునరావృతం అయినట్టుగా అనిపిస్తాయి. ఓంకార్ నాయుడు పాత్రలో తరుణ్ భాస్కర్ ఒదిగిపోయిన తీరు మెప్పిస్తుంది. ఆయన గోదావరి యాస పలికిన విధానం కూడా బాగుంది. భార్య తిరగబడేంత వరకూ ఒకలా కనిపించిన తరుణ్, భార్య చేతిలో తన్నులు తినప్పట్నుంచి ఆయన ప్రదర్శించిన నటన, హావభావాలు మరో స్థాయిలో ఉంటాయి. శాంతి పాత్రలో ఈషా రెబ్బా నటన ఈ సినిమాకి హైలైట్. ప్రథమార్ధంలో కళ్లతోనే భావాలు పలికిస్తూ పాత్రని పండించింది. భర్తని ఎదిరిస్తూ చేసే యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకుల్ని అలరించేలా ఉంటాయి. బ్రహ్మాజీతోపాటు ఇతర నటులు పాత్రల పరిధి మేరకు మంచి అభినయం ప్రదర్శించారు. సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. దర్శకుడు గోదావరి నేపథ్యాన్ని తెరపై చూపిస్తూ కథని చెప్పిన తీరు, నందకిశోర్ సంభాషణలు ఆకట్టుకునేలా ఉంటాయి.

## అమెజాన్‌లోకి వస్తున్న నారీ నారీ నడుమ మురారి'

సంక్రాంతి కానుకగా విడుదలై, విజయం అందుకున్న కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ 'నారీ నారీ నడుమ మురారి' ఓటీటీ విడుదల తేదీ తాజాగా ఖరారైంది. 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో ఫిబ్రవరి 4 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతోపాటు కన్నడ, తమిళం, మలయాళం, హిందీలోనూ ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతుందని సదరు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. సంక్రాంతి బరిలోకి చివరిగా వచ్చిన ఈ చిత్రం నిరూపించారు. బీటెక్ చేసి ఆర్కిటెక్ట్‌గా పని చేస్తున్న కుర్రాడు గౌతమ్ (శర్వానంద్). నిత్య (సాక్షి వైద్య)తో ప్రేమలో ఉన్న తను.. ఇంట్లో వాళ్లను ఒప్పించి పెళ్లి పీటలెక్కాలని అనుకుంటాడు. ఈ పెళ్లికి తొలుత నిత్య తండ్రి రామలింగం (సంపత్ రాజ్) అడ్డు చెప్పినా.. తర్వాత అంగీకరిస్తాడు. ఆ పెళ్లి రిజిస్టర్ ఆఫీస్‌లో జరగాలని షరతు పెడతాడు. తప్పని పరిస్థితుల్లో దీనికి గౌతమ్ ఓకే అంటాడు. అలా పెళ్లికి దరఖాస్తు చేసుకున్నాక



ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తింది. ఇద్దరమ్మాయిల మధ్య నగిలిపోయే వ్యక్తిగా హీరో శర్వానంద్ , హీరోయిన్లుగా సాక్షీ వైద్య, సంయుక్త ఆకట్టుకున్నారు. సీనియర్ నటుడు నరేశ్, సత్య, సునీల్, వెన్నెల కిశోర్ తమ మార్క్ కామెడీతో అలరించారు. వినోదాత్మక కథలపై తనకెంత పట్టుందో దర్శకుడు రామ్ అబ్బరాజు ఈ సినిమాతో మరోసారి గౌతమ్‌కు ఓ అనుకోని చిక్కు ఎదురవుతుంది. దానికి, కాలేజీలో ప్రేమించిన దియా (సంయుక్త)కు ఉన్న సంబంధం ఏంటి? అసలు వాళ్లిద్దరూ ఎందుకు విడిపోవాల్సి వచ్చింది? ఈ రెండు ప్రేమకథల వల్ల గౌతమ్ తండ్రి కార్తీక్ (నరేశ్) - పిన్ని పల్లవి (సిరి హనుమంతు)ల దాంపత్య జీవితం విడాకుల దాకా ఎందుకు వెళ్లింది? అన్నది మిగతా కథ.



## 6న హాట్‌స్టార్‌లోకి రాజాసాబ్

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వచ్చిన ఫాంటసీ హారర్ కామెడీ చిత్రం 'ది రాజాసాబ్'. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జియో హాట్‌స్టార్ వేదికగా ఫిబ్రవరి 6 నుంచి స్ట్రీమింగ్ కానుంది. దేవనగర సంస్థానానికి ఒకప్పుడు జమిందారు గంగాదేవి (జరీనా వహాబ్). అంత గొప్ప నేపథ్యమున్నా తన మనవడు రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)తో కలిసి గంగమ్మగా సాధారణ జీవితం గడుపుతుంటుంది. తన నాన్నమ్మ అంటే రాజుకు ప్రాణం. వయసు ప్రభావం కారణంగా మతిమరుపు సమస్యలతో బాధపడుతూ ఉంటుంది గంగమ్మ. తనకు సంబంధించిన చాలా విషయాల్ని మరిచిపోయినా తన భర్త కనకరాజు (సంజయ్‌దత్)ని మాత్రం మరిచిపోదు. తనకు కలలో కనిపిస్తున్న తాతని ఎలాగైనా వెతికి తీసుకురమ్మని రాజాసాబ్‌ని కోరుతుంది. కానీ, కనకరాజే తనకున్న రకరకాల విద్యలతో నాన్నమ్మ, మనవడిని నర్సాపూర్ అడవిలోని రాజమహల్‌కి వచ్చేలా చేస్తాడు. ఒక దశలో ఇద్దరినీ చంపేయాలని కూడా అనుకుంటాడు. మార్మిక విద్యలెన్నో తెలిసిన కనకరాజుని రాజాసాబ్ ఎలా ఎదుర్కొన్నాడు? అసలు కనకరాజు గతమేమిటి?అతని లక్ష్యమేమిటి? రాజాసాబ్ జీవితంలోకి వచ్చిన ముగ్గురమ్మాయిలు భైరవి (మాళవిక మోహనన్), లబెస్సీ (నిధి అగర్వాల్) అనిత (రిద్ది కుమార్) ఎవరు? తదితర విషయాలను సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.

## రజనీ, కమల్ మల్టీస్టారర్ మూవీ
### జైలర్ డైరెక్టర్ చేతికి ప్రాజెక్ట్

ఇండియన్ సినిమా స్థాయిని మరో మెట్టు పైకి తీసుకెళ్లిన పాన్ ఇండియా చిత్రాలు, సీక్వెల్స్, ప్రీక్వెల్స్ హవా కొనసాగుతూనే ఉంది. ఇదే క్రమంలో మల్టీస్టారర్ సినిమాలపై కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతోంది. ముఖ్యంగా టాప్ స్టార్స్ కలిసి కనిపిస్తే ఆ సినిమా రిలీజ్‌కు ముందే భారీ హైప్ క్రియేట్ అవుతోంది. అలాంటి క్రేజీ కాంబినేషన్‌లో ఒకటిగా సూపర్ స్టార్ రజినీకాంత్ మరియు యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ కలిసి నటించే సినిమా గత కొన్నాళ్ల క్రితం ఒక్కసారిగా సెన్సేషన్‌గా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ఇద్దరు లెజెండరీ నటులు కలిసి కనిపించే ఒక ప్రాజెక్ట్ కమల్ హాసన్ నిర్మాణంలో ఉందన్న వార్తలు ఉన్నప్పటికీ, అది కాకుండా మరోసారి వీరి కలయికలో కొత్త సినిమా రాబోతుందన్న ప్రచారం ఇప్పుడు తమిళ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా వినిపిస్తున్న బజ్ ప్రకారం, ఈ భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌ను 'జైలర్' దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ టేకోవర్ చేసినట్టు టాక్ వినిపిస్తోంది. ఈ వార్తలకు మరింత బలం చేకూర్చేలా, నెల్సన్ ఇప్పటికే రజినీకాంత్ ? కమల్ హాసన్ కలయికపై ఒక అనౌన్స్మెంట్ కట్ లేదా కాన్సెప్ట్ వీడియో తరహా విజువల్‌ను సిద్ధం చేస్తున్నాడన్న రూమర్స్ కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్ వెంటనే సెట్స్‌పైకి వెళ్లే అవకాశం మాత్రం తక్కువగా ఉందని సమాచారం. ప్రస్తుతం నెల్సన్ 'జైలర్ 2'తో పాటు ఇతర కమిట్‌మెంట్స్‌లో బిజీగా ఉండగా, తెలుగులో కూడా ఒక సినిమా చేయాల్సి ఉన్నట్టు తెలుస్తోంది. ఆ ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాతే ఈ భారీ మల్టీస్టారర్‌పై దృష్టి పెట్టే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. రజినీకాంత్, కమల్ హాసన్ ఇద్దరూ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే అది కేవలం సినిమా మాత్రమే కాకుండా ఒక చరిత్రగా నిలుస్తుందన్న అభిప్రాయం అభిమానుల్లో ఉంది. అందుకే ఈ ప్రాజెక్ట్‌పై వస్తున్న ప్రతి చిన్న వార్త కూడా భారీ చర్చకు దారి తీస్తోంది.



## కృతికి కలిసొస్తుందా?

కృతి శెట్టి. తెలుగు ఆడియన్స్ కు ఈ పేరు తెలియని వారుండరు. ఉప్పెన సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన కృతి శెట్టి మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ ను అందుకున్నారు. ఉప్పెన హిట్ తో కృతికి మంచి క్రేజ్ ఏర్పడింది. ఆ క్రేజ్ తోనే అమ్మడికి మంచి అవకాశాలు కూడా వచ్చాయి. ఉప్పెన తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలు మంచి ఫలితాల్నే ఇచ్చాయి.

కానీ ఆ తర్వాత కృతి చేసిన సినిమాలన్నీ వరుసగా నిరాశ పరుస్తూ వచ్చాయి. మాచర్ల నియోజకవర్గం, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, ది వారియర్, కస్టడీ, మనమే ఇలా ఆమె చేసిన సినిమాలన్నీ ఒకదాన్ని మించి ఒకటి ఫ్లాపులుగా నిలవడంతో క్రమంగా కృతికి తెలుగులో అవకాశాలు కూడా తగ్గుముఖం పట్టాయి. శర్వానంద్ తో చేసిన మనమే సినిమానే కృతి తెలుగులో చేసిన ఆఖరి సినిమా. తెలుగులో అవకాశాలు తగ్గడంతో కృతి వేరే భాషలపై ఫోకస్ చేసింది. అందులో భాగంగానే తమిళంలో ఓ రెండు సినిమాలకు సైన్ చేసింది. అనుకున్నట్టే తమిళంలో కృతికి మంచి అవకాశాలే వచ్చాయి. కార్తీ హీరోగా వా వాతియార్ చేయగా, ఎన్నో వాయిదాల తర్వాత రీసెంట్ గా పొంగల్ కు ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్డ్ రెస్పాన్స్ ను తెచ్చుకుంది. వా వాతియార్ కాకుండా కృతి చేతిలో లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే సినిమా కూడా ఉంది. కోలీవుడ్ యూత్ స్టార్ ప్రదీప్ రంగనాథ్ హీరోగా విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. ప్రదీప్ సినిమాలకు యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. పైగా అతను చేసే సినిమాల్లో నటించే హీరోయిన్లకు కూడా మంచి క్రేజ్ ఏర్పడుతుంది. లవ్ టుడే తో ఇవానా మంచి క్రేజ్ అందుకోగా,



డ్రాగన్ తర్వాత కయదు లోహర్ కు కూడా మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇప్పుడు లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ తర్వాత తనకు కూడా అదే తరహా ఫాలోయింగ్, క్రేజ్ వస్తాయని కృతి ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వాస్తవానికి ఈ మూవీ ఎప్పుడో రిలీజవాల్సింది కానీ కొన్ని కారణాల వల్ల పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమా ఇప్పుడు రిలీజ్ కు రెడీ అవుతుంది. లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానున్నట్టు తెలుస్తోంది. కృతి ఇప్పుడు తన ఆశలన్నింటినీ ఈ మూవీపైనే పెట్టుకున్నారు. కృతి తమిళ డెబ్యూ సినిమా వా వాతియార్ బాక్సాఫీస్ వద్ద ఫెయిలైన నేపథ్యంలో ఈ సినిమా అయినా అమ్మడి ఆశను నెరవేరుస్తుందా లేదా అనేది చూడాలి.

## పల్నాడు నేపథ్యంలో భగవంతుడు మూవీ

టాలీవుడ్ యువ నటుడు తిరువీర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'భగవంతుడు'. పల్నాడు నేపథ్యంలో ఈ సినిమా రాబోతుండగా.. తాజాగా చిత్ర యూనిట్ టీజర్‌ను విడుదల చేసింది.పల్లెటూరి నేపథ్యంలో సాగే పీరియడ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రం టీజర్‌లో చూపించిన విజువల్స్ మరియు తిరువీర్ పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ సినిమాపై భారీ ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. మసూద, ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో వంటి చిత్రాలతో నటుడిగా తన సత్తా చాటిన తిరువీర్ ఇందులో మరో విభిన్నమైన మరియు భావోద్వేగపూరితమైన పాత్రలో కనిపించబోతున్నాడు. జీజీ విహారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రవి పనస ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్‌పై రవి పనస నిర్మిస్తుండగా ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తోంది. రిషి నాగరాజు, కాలకేయ ప్రభాకర్, రవీంద్ర విజయ్, మురళిధర్ గౌడ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం తెలుగుతో పాటు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కాబోతుంది.



PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154